తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
7 సెప్టెంబర్ 2026
పేజీలు - 12

# మేడిపల్లిలో ఘరానా మోసం

- **గ్రామ సర్పంచ్ భర్త నిర్వాకం..**
- **రూ.37 లక్షల పనులకు 'ఫోర్జరీ'తో స్కెచ్..?**
- **ఆశ్రమ పాఠశాల కాంపౌండ్‌వాల్ పనుల్లో సంచలన ఆరోపణలు..**
- **విడిసి ఏర్పాటు.. తీర్మానాలు.. సంతకాలపై తీవ్ర అనుమానాలు..**
- **గ్రామసభ లేకుండానే కమిటీ ఏర్పాటు చేశారంటున్న గ్రామస్థులు..**
- **బినామీ కాంట్రాక్టర్ పేరుతో గుట్టుచప్పుడు కాకుండా పనులా?**
- **ఆరోపణల నడుమ పాత విడిసి రద్దు.. కొత్త కమిటీ ఏర్పాటుకు సిద్ధం..**
- **పనులు నిలిపివేసి రికార్డులన్నీ బయటపెట్టాలని డిమాండ్**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** రూ.37 లక్షలు... ప్రభుత్వ నిధులు... ఆశ్రమ పాఠశాల కాంపౌండ్‌వాల్... కానీ పనుల కంటే ముందే 'ఫోర్జరీ' ఆరోపణలు! మేడిపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాల కాంపౌండ్‌వాల్ నిర్మాణ పనులు ఇప్పుడు గ్రామంలో తీవ్ర చర్చకు దారితీశాయి. గ్రామంలోని కొంతమంది నాయకులు ఆరా తీయగా అనేక విషయాలు బట్టబయలు అయ్యాయి. గ్రామ సర్పంచ్ భర్త తెరవెనుక చక్రం తిప్పగా, ఆ అవకతవకలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. నిర్మాణ పనులకు సంబంధించి ఏర్పాటు చేసినట్లు చెబుతున్న విడిసిపై పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గ్రామసభ నిర్వహించకుండానే కమిటీ ఏర్పాటు చేశారనే ఆరోపణలు, ఇతర గ్రామాలకు చెందిన వ్యక్తులను కమిటీలో చేర్చారనే అభ్యంతరాలు, తీర్మానాలపై సంతకాల విషయంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తాజాగా ఈ వివాదం నేపథ్యంలో పాత విడిసిని రద్దు చేసి కొత్త కమిటీని ఏర్పాటు చేస్తామని పంచాయతీ కార్యదర్శి ప్రకటించడం మరింత ఆసక్తి రేపుతోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లిలో చోటుచేసుకున్న ఈ ఘటన సర్వత్రా చర్చకు దారితీసింది.

### సంతకాలు ఎవరివి..? ఎవరు పెట్టారు..?

ఈ వ్యవహారంలో అత్యంత కీలకంగా మారింది విడిసి తీర్మానాలపై సంతకాల అంశం. తమ సంతకాలను ఫోర్జరీ చేశారనే ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అసలు రికార్డులను అధికారులు స్వాధీనం చేసుకుని పరిశీలించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. సంతకాలు నిజమైనవేనా? నకిలీవా? అన్నది తేల్చేందుకు సంబంధిత వ్యక్తుల నమూనా సంతకాలను తీసుకుని అవసరమైతే ఫోరెన్సిక్ పరీక్షలు నిర్వహించాలని కోరుతున్నారు. సంతకాలపై ఆరోపణలు నిజమైతే.. ఇది కేవలం పంచాయతీ వివాదంగా మిగిలిపోదని, క్రిమినల్ కేసుల వరకు వెళ్లే అవకాశం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. అందుకే అసలు రికార్డులను భద్రపరిచి, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని వారు పట్టుబడుతున్నారు.

### పాత విడిసి రద్దు.. అసలు కథేంటి?

ఆరోపణలు వెల్లువెత్తడంతో అధికారులు సూచించిన మేరకు, గ్రామ పంచాయతీ పాలకవర్గం నిర్ణయం ప్రకారం పాత విడిసిని రద్దు చేసి పాలకవర్గం సమక్షంలో పారదర్శకంగా నూతన విడిసిని ఏర్పాటు చేస్తామని పంచాయతీ కార్యదర్శి ప్రకటించినట్లు గ్రామస్థులు చెబుతున్నారు. అయితే ఇక్కడే అసలు ప్రశ్నలు మొదలయ్యాయి. పాత కమిటీ ఎలా ఏర్పడింది? గ్రామసభ జరిగిందా? సభ్యులను ఎవరు ఎంపిక చేశారు? తీర్మానాలు ఎలా చేశారు? సంతకాలు ఎవరు చేశారు? అన్న అంశాలపై ముందుగా విచారణ జరగాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. పాత కమిటీ ఏర్పాటు తీరుపై విచారణ చేయకుండానే కొత్త కమిటీ ఏర్పాటు చేస్తే అసలు ఆరోపణలు మరుగున పడే ప్రమాదం ఉందని వారు అంటున్నారు.

### రూ.37 లక్షల పనుల్లో బినామీ ఎవరు?

కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి సంబంధించిన రూ.37 లక్షల పనుల్లో బినామీ కాంట్రాక్టర్ వ్యవహారం ఉందా? అన్న అనుమానాలు కూడా తెరపైకి వచ్చాయి. పనులకు సంబంధించిన వర్క్ ఆర్డర్, అంచనాలు, మెజర్‌మెంట్ బుక్ (ఎంబీ), బిల్లులు, చెల్లింపులు తదితర రికార్డులను బహిర్గతం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వ నిధులతో చేపడుతున్న పనులు పారదర్శకంగా జరగాల్సి ఉండగా, సంబంధిత ప్రక్రియపై స్పష్టత లేకుండానే పనులు కొనసాగుతున్నాయనే ఆరోపణలు అనుమానాలకు తావిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు. రూ.37 లక్షల పనులకు అసలు బాధ్యత ఎవరిది? కాంట్రాక్టర్ ఎవరు? పనుల పర్యవేక్షణ ఎవరు చేస్తున్నారు? అన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

### పంచాయతీ ట్రాక్టర్.. సిబ్బందిపైనా అనుమానాలు..

ఇదే వ్యవహారానికి తోడు మేడిపల్లి గ్రామ పంచాయతీ ట్రాక్టర్, సిబ్బంది వినియోగంపైనా ఫిర్యాదులు అధికారుల దృష్టికి వెళ్లాయి. ట్రాక్టర్‌ను పంచాయతీ పనులకే వినియోగించారా? వ్యక్తిగత పనులకు ఉపయోగించారా? అన్నదానిపై లాగ్‌బుక్, డీజిల్ రికార్డులు, మరమ్మతుల ఖర్చులు పరిశీలించాలని ఫిర్యాదుదారులు కోరుతున్నారు. పంచాయతీ సిబ్బంది విధుల విషయంలో హాజరు రిజిస్టర్లు, డ్యూటీ రికార్డులను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

### పనులు ఆపాలి.. రికార్డులు బయటపెట్టాలి

ఈ మొత్తం వ్యవహారంపై పంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ, ఎంపీడీఓ, డీఎల్‌పీఓ, డీపీఓలు తక్షణమే స్పందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. విచారణ పూర్తయ్యే వరకు కాంపౌండ్‌వాల్ పనులను నిలిపివేయాలని కోరుతున్నారు. విడిసి ఏర్పాటు నుంచి పనుల అమలు వరకు ప్రతి దశకు సంబంధించిన రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని అంటున్నారు. తప్పుడు తీర్మానాలు, ఫోర్జరీ సంతకాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై క్రిమినల్ కేసులతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. మిగతా 12లో..

## సీతారామ తెస్తారా? రాజీనామా చేస్తారా?

- **ఎమ్మెల్యే కు నియోజక వర్గ ప్రజల,ప్రజాప్రతినిధుల డిమాండ్**
- **నియోజక వర్గంలో తిరుగ లేకపోతున్నామంటూ కాంగ్రెస్ నాయకుల ఆవేదన**



**బయ్యారం సెప్టెంబర్ 6( జనంసాక్షి) :** ఇల్లందు నియోజక వర్గం బి ఆర్ ఎస్ పదేళ్ల పాలనలో మోసపోయింది.లక్ష ఎకరాలకు నీరు అందించే పథకం,శంకుస్థాపన చేసి వదిలేశారు. సీతారామ జలాలు వస్తె బయ్యారం గార్ల మండలాల్లో పాతిక వేల ఎకరాలు సస్యశామలమవుతుంది. గోదావరి జలాలు నియోజక వర్గానికి రాకుండా వివక్షత చూపుతున్నారు.శాశ్వత నీటి పథకంలేక నేడు నియోజక వర్గంలో కరువు తాండవిస్తుంది.కనకన్నా.. సీతారాం తో గోదావరి జలాలను మా ప్రాంతానికి తెస్తావా..లేక రాజీనామచేసి ఉపఎన్నికలు తేస్తావా అంటూ నియోజక వర్గం లోని రైతులతో పాటు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యే కోరాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఇల్లందు వ్యవసాయ మార్కెట్ యార్డులో నియోజక వర్గ రైతుల,ప్రజాప్రతినిధుల, కాంగ్రెస్ నాయకుల సమావేశం ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశానికి బయ్యారం మండలం లోని రైతులు, ప్రజా ప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు మూలమధుకర్ రెడ్డి నాయకత్వంలో భారీ సంఖ్యలో హాజరు కాగా, గార్ల మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు భూక్యా రామ్ సింగ్ నాయకత్వంలో రైతుల, ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సంధర్భంగా రైతులు,ప్రజాప్రతినిధులు ఇల్లందు ప్రాంతం రోళ్ళపాడు నుంచి ఎత్తిపోతల ద్వారా బయ్యారం పెద్ద చెరువులోకి,అక్కడి నుండి తులరాం ప్రాజెక్టుకు గోదావరి జలాలను తరలించేందుకు 2016 ఫిబ్రవరి 16 న నాటి ముఖ్యమంత్రి కె సి ఆర్ శంకు స్థాపన చేసి గిరిజన ప్రాంతమనే వివక్షత తో దాన్ని వదిలి వేశారని తెలిపారు.

పలితంగా పాతిక వేల ఎకరాలకుసాగు నీటి పథకం అమలు కాకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే పూర్తయి వుంటే బయ్యారం ,గార్ల మండలాల తోపాటు మహబూబాబాద్ జిల్లాలోని కంబాల పల్లిచెరువుకు సాగునీరు అందించడంతోపాటు మహబూబాబాద్ పట్టణానికి మంచినీటి సమస్య పూర్తిగా తొలిగిపోయేదని తెలిపారు. ఆ పథకం అమలుకాని పలితంగా నేడు ఎన్నడు లేని విధంగా రెండు మండలాలు కరువు పరిస్థితిని ఎదుర్కొంటున్నాయనీ అన్నారు. ఎక్కడలేనివిధంగా మిగతా 12లో..



## కెరమెరిలో పొలాల అమావాస్య సందడి

### కిటకిటలాడిన దుకాణాలు

**కెరమెరి,సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** రానున్న పోలాల అమావాస్య పండుగ సందర్భంగా ఆదివారం నాడు కెరమెరి మండల కేంద్రంలోని దుకాణాలు రద్దీగా మారాయి. పొలాల అమావాస్య పండుగను పురస్కరించుకొని వారసంతలో రైతుల సందడి నెలకొంది. వ్యవసాయంలో రైతులకు నిత్యం తోడుండే బసవన్నలను (ఎద్దులను) ఈ పండుగ రోజున ప్రత్యేకంగా అలంకరించి పూజిస్తారు. దీంతో తమ బసవన్నలను అందంగా ముస్తాబు చేసేందుకు రైతులు రంగురంగుల జోలు, గజ్జలు, కొమ్ములకు రంగులు, పూసల దండలు, రంగుల తాళ్లు తదితర అలంకరణ సామాగ్రిని పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. కెరమెరి మార్కెట్ లో రంగురంగుల జోలుల దుకాణాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రైతులు తమ ఎద్దులకు ఇష్టమైన రంగులను ఎంపిక చేసుకుంటూ బేరసారాలు చేస్తున్నారు. దీంతో మండల కేంద్రంలో ఎక్కడ చూసినా పండుగ వాతావరణం నెలకొంది.

# 1000 రోజుల పాలన చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసింది?



**సారంగాపూర్,సెప్టెంబర్6(జనం సాక్షి)** సారంగాపూర్ మండల కేంద్రంలో 1000 రోజుల కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ ఆదేశాల మేరకు మండల నాయకులు పారిశుద్ధ్య కార్యక్రమం పాల్గొని డ్రైనేజీ తీయడం అలాగే రోడ్లు ఊడవడం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ దేవి శంకర్ మాట్లాడుతూ గత కెసిఆర్ పాలనలో పల్లెలు పచ్చగా ఉండి అభివృద్ధిలో దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ నిలబడింది కేసీఆర్ పారిశుద్ధ్య కార్మికులను నియమించి వారికి ప్రతి నెల జీతాలు చెల్లించేవారు అలాగే ప్రతి గ్రామ పంచాయతీకి ఒక ట్రాక్టర్ కొనుగోలు చేసి దాని నిర్వహణ బాధ్యతలను చూసేవారనీ ప్రతి ఊరిలో స్మశాన వాటిక సెగ్రెషన్ షెడ్డు డంపింగ్ యార్డ్ క్రీడా ప్రాంగణాలు నిర్మించారని తెలిపారు. కానీ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో కనీసం పారిశుద్ధ్య కార్మికులకు మూడు నెలల నుండి వేతనాలు చెల్లించడం లేదు గ్రామపంచాయతీకి ఇచ్చిన ట్రాక్టర్లకు ఇంధన కొరతతో అవి మూలకు పడ్డాయి సెగ్రిగేషన్ షెడ్డు గాని డంపింగ్ యార్డ్ ,స్మశాన వాటికలు గాని నిర్వహణ లోపంతో పనికిరాకుండా పోయినాయి రైతులకు యూరియా యాప్ తెచ్చి రైతులను అష్ట కష్టాలు పెడుతున్నాడు. 24 గంటల కరెంటును గాలికి వదిలేశాడు వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తానని చెప్పి ఎగొట్టినాడు రైతుబంధు రైతు బీమా పక్కన పడేశాడు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయి 420 హామీలను ఆయన మేనిఫెస్టోలో పెట్టి ఎగ్గొట్టాడు 6 గ్యారంటీలు అని చెప్పి వాటిని నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని మేము బీఆర్ఎస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాము మీరు ఇచ్చిన హామీలు అన్నిటిని నెరవేర్చాలని లేని పక్షంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పోరుబాట

- నేడు ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత
- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6 ( జనం సాక్షి):** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పోరుబాట నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న ఆదివారం తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల విఫల పాలన పై, మేనిఫెస్టోలో ఇచ్చిన 420 హామీలు, 6 గ్యారంటీలు ఆమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు సోమవారం.ఉదయం 10 గంటలకు చెన్నారావుపేట మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరగనున్న ప్రజావాణి కార్యక్రమంలో ఎంపీడీవోకు వినతి పత్రం అందించనున్నట్లు తెలిపారు. కావున మండల బిఆర్ఎస్ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, గ్రామ నాయకులు, పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# అగ్ని ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 06 (జనం సాక్షి):** మండలం రాఘవపురం గ్రామంలో ప్రమాదవ శాత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన స్థలాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం పరిశీలించారు. ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో పిల్లల విద్యా సర్టిఫికెట్లు, బట్టలు, నిత్యవసరాలు, నగదు పూర్తిగా కాలిపోయాయని బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ఎదుట కన్నీటిపర్యంతమ య్యారు. దీంతో స్పందించిన కడియం శ్రీహరి బాధిత కుటుంబాన్ని ఓదార్చి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. తక్షణ సహాయంగా ఆర్థిక సాయం అందించడంతో పాటు, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 50 సిమెంట్ బస్తాలు వెంటనే ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వ ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి భరోసా కల్పించారు. అదేవిధంగా గ్రామంలో అసంపూర్తిగా ఉన్న ఎస్సీ (మాల) కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 15 రోజుల్లో నిధులు మంజూరు చేయిస్తానని, 3నెలల్లో నిర్మాణం పూర్తి చేసే విధంగా నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కడియం శ్రీహరి సూచించారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు జూలూకుంట్ల శిరీష్ రెడ్డి, స్థానిక ప్రజాప్ర తినిధులు, నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చాయ్ క్లబ్ ప్రారంభించిన సీఐ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని పోలీస్ స్టేషన్ రోడ్డులో గల పాత సంఘమిత్ర కాలేజీ కాంప్లెక్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన చాయ్ క్లబ్‌ను భూపాలపల్లి సీఐ చెన్నూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో నూతనంగా ఏర్పాటవుతున్న వ్యాపార సంస్థలు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆకాంక్షించారు. నిర్వాహకుడు పెంచాల వంశీకి శుభాకాంక్షలు తెలిపారు. కస్టమర్లకు నాణ్యమైన టీ, కాఫీతో పాటు వివిధ రకాల స్నాక్స్‌ను ఆహ్లాదకరమైన వాతావరణంలో అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# గణేష్ మండపాలకు పోలీసుల అనుమతి తప్పనిసరి

## ఎస్సై రాజు



**కెరమెరి సెప్టెంబర్ 5 (జనంసాక్షి),** కెరమెరి మండలంలో రానున్న గణేష్ ఉత్సవాలను పురస్కరించుకొని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకోవాలని ఎస్సై రాజు సూచించారు. గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఉత్సవాల సమయంలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీసుల సూచనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని ఎస్సై రాజు కోరారు.

# వినూత్న ఉత్పత్తులతో స్వయం ఉపాధికి అవకాశాలు

## మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనం సాక్షి) :**మిల్లెట్ ఉత్పత్తులను తయారు చేయడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందించడంతోపాటు స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అన్నారు. ఆదివారం హనుమకొండ గోపాల్ పూర్ జవహర్ కాలనీలో ఐఐఎంఆర్ న్యూట్రి హబ్ ప్రోత్సాహంతో ఉజ్వల చంద్రగిరి అనే యువతి ఎంటర్ప్రెన్యూషిప్ లో భాగంగా నెలకొల్పిన అరిస్సా గ్రోత్ ఫార్మ్స్ మిల్లెట్ పన్నీరు మాన్యూఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఉత్పత్తి యూనిట్ కు సంబంధించిన వివరాలను ఎంటర్ప్రెన్యూరర్ ఉజ్వలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హనుమకొండలో దేశంలోనే తొలిసారిగా ప్లాంట్ బేస్డ్ మిల్లెట్ పన్నీర్ తయారీ యూనిట్ ఇది అని, ఈ యూనిట్‌లో పాల ఉత్పత్తులతో కాకుండా మొక్కల నుంచి లభించే ప్రోటీన్‌ను ఉపయోగించి నాన్-డెయిరీ మిల్లెట్ పన్నీర్, మిల్లెట్ తయారు చేస్తామని తెలిపారు. ఆరోగ్యకరమైన, పోషక విలువలతో కూడిన ప్రత్యామ్నాయ ఆహార ఉత్పత్తుల తయారీకి ఈ యూనిట్ దోహదపడుతుందన్నారు.ఈ పరిశ్రమ ఏర్పాటుకు హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ ఆర్కేవీవై రాఫ్తార్ కార్యక్రమం ద్వారా స్థాపించినట్లు పరిశ్రమ నిర్వాహకురాలు ఉజ్వల కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మిల్లెట్ ఆధారిత ఉత్పత్తుల తయారీలో ఐఐఎంఆర్ వంటి సంస్థల సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని కొత్త ఉత్పత్తులను అభివృద్ధి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్ రీసెర్చ్ న్యూట్రి హబ్‌కు చెందిన డాక్టర్ జె.స్టాన్లే , జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ నవీన్ కుమార్, న్యూట్రిహబ్ బృందం, తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖ బర్తరఫ్.. బీసీలపై వివక్ష

## బిసి సంక్షేమ సంఘం



**నిర్మల్ టౌన్ సెప్టెంబర్ 06,(జనంసాక్షి):** బీసీ సామాజిక వర్గానికి చెందిన కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బీసీలను అణచివేయడమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ ,అనుముల భాస్కర్ లు. ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా బీసీ ప్రజాప్రతినిధులపై వివక్ష చూపడం సరికాదన్నారు. ఇతర ప్రజాప్రతినిధుల వ్యాఖ్యలను పట్టించుకోని ప్రభుత్వం సురేఖ విషయంలో భిన్నంగా వ్యవహరించిందని విమర్శించారు. సురేఖను వెంటనే మంత్రి పదవిలో పునరుద్ధరించి బీసీల ఆత్మగౌరవాన్ని కాపాడాలని, లేనిపక్షంలో బడుగు, బలహీన వర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# లబ్ధిదారులందరూ సకాలంలో ఇంటిని నిర్మించుకోవాలి

## గ్రామ సర్పంచ్ సబ్ డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు



**మహా ముత్తారం సెప్టెంబర్ 06(జనం సాక్షి)** ఇందిరమ్మ ఇల్లు వచ్చిన లబ్ధిదారులందరూ ఇందిరమ్మ ఇంటిని ఎంత తొందరగా నిర్మించుకుంటే అంత మంచిదని గ్రామ సర్పంచ్ మరియు సబ్ డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గొర్ల బాపు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు,మహా ముత్తారం మండల కేంద్రానికి చెందిన, జాడి బాపు, ముక్కెర రాజమల్లు, గడ్డం రాజేష్,గార్ల ఇందిరమ్మ ఇంటి భూమి పూజ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కాటారం సబ్ డివిజన్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండగొర్ల బాపు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాడి రాజయ్య, కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడానికి చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైన గృహాల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంత ఇంటిని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామ గ్రామాన వచ్చిన ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులందరూ నిర్భయంగా భూమి పూజ చేసుకొని ఇంటిని నిర్మించుకునేందుకు ఎంత ఉత్సాహంగా ఉండాలని తెలిపారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల వల్ల ఎలాంటి ఆటంకాలు లేకుండా సంబంధిత అధికారులు చర్యలు చేపడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు, లింగమళ్ళ రాజయ్య,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, తాటి లచ్చయ్య, మాజీ సర్పంచ్, బుర్రి నర్సయ్య,గౌడ్,లింగమళ్ళ. రాజయ్య, టౌన్ యూత్ అధ్యక్షులు, తాళ్లపల్లి సుధాకర్, గౌడ్,వార్డ్ మెంబెర్స్, జనగాం రాజయ్య, కొండ నీతిన్, నాయకులు, మారగోని బాపు, (టైలర్ ) చీటూరి అశోక్, ముక్కెర రాజయ్య,దాసరి రవి,యూత్ నాయకులు, కల్వచర్ల, రజాకార్,ముక్కెర శ్రీనివాస్, గజ్జెల, నరేష్,స్థానిక కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

## :ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ ,సెప్టెంబర్ 7 ,( జనం సాక్షి ):** పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయినిరాజేందర్రెడ్డి తెలిపారు. నియోజకవర్గానికి చెందిన 123 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.32,40,000/- విలువైన సీఎం సహాయనిధి చెక్కులను బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనారోగ్యంతో చికిత్స పొందిన కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, నియోజకవర్గ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలిచి వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.

# నేడు అబ్బుస్ ఫంక్షన్‌హాల్‌లో 'సీరత్ మోహ్సిన్ ఇన్సానియాత్' సభ




**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)**వరంగల్ జిల్లా జమియత్ ఉలేమా ఆధ్వర్యంలో 'సీరత్ మోహ్సిన్ ఇన్సానియాత్ సల్లల్లాహు అలైహి వసల్లం' పేరుతో సోమవారం మగ్రిబ్ నమాజ్ అనంతరం 7 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు జమియత్ ఉలేమా ప్రతినిధులు తెలిపారు. ఈమెరకు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. .సెప్టెంబర్ 7న మగ్రిబ్ నమాజ్ అనంతరం ఎల్‌బీ నగర్‌లోని అబ్బుస్ ఫంక్షన్‌హాల్‌లో సభ జరగనుంది.వరంగల్ జిల్లా జమియత్ ఉలేమా ఎ హింద్,ఉస్తాద్ ఉలేమా,పాస్‌బానే ఖౌమ్ వ మిల్లత్ హజ్రత్ మౌలానా ముహమ్మద్ యూసుఫ్ జాహిద్ సాహెబ్ మజాహెరీ అధ్యక్షతన మరియు జమ్మియతే ఉలేమా ఎ హింద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.సభకు ముఖ్య అతిథిగా జమియత్ ఉలేమా-ఎ-హింద్ కేంద్ర ప్రధాన కార్యదర్శి హజ్రత్ మౌలానా ముఫ్తీ ముహమ్మద్ మాసూమ్ సాహెబ్ ఖాస్మీ హాజరై ప్రసంగించనున్నారు.ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)జీవిత విధానం,ఆయన బోధనలు,మానవతా విలువలు,ఆయన చూపిన మార్గంలో మన జీవితాలను ఎలా కొనసాగించాలనే అంశాలపై సభలో వివరించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రవక్త ముహమ్మద్(సల్లల్లాహు అలైహి వసల్లం)ను ప్రేమించే ప్రతి ఒక్కరూ సభకు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమియత్ ఉలేమా-ఎ-వరంగల్ జిల్లా అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అయూబ్ సాహెబ్ ఖాస్మీ,జిల్లా ప్రధాన కార్యదర్శి మౌలానా మునవ్వర్ హుస్సేన్ సాహెబ్ ఖాస్మీ కోరారు.సభకు హాజరయ్యే వారికి భోజన ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపారు.సభకు కన్వీనర్‌గా జమియత్ ఉలేమా-ఎ-వరంగల్ నగర కార్యదర్శి హాఫిజ్,ఖారీ అబ్దుల్ ముఖీత్ సాహెబ్ రహ్మానీ వ్యవహరించనున్నారు.ప్రెస్‌మీట్‌లో జమియత్ ఉలేమా వరంగల్ నగర అధ్యక్షుడు మౌలానా సయ్యద్ అయూబ్ సాహెబ్ ఖాస్మి ,మౌలానా మొహ్సిన్ సాహెబ్ ఖాస్మి నక్షద్బంధి మౌలానా నౌషాద్ అక్తర్ సాహెబ్,మౌలానా వాజిద్ సాహెబ్ హుస్సానీ,షేక్ జాకీర్ సాహెబ్,సయ్యద్ ఒసామా సాహెబ్,హాఫిజ్ అబ్దుల్ సలామ్ సాహెబ్,హాఫిజ్ అబ్దుల్ కలాం సాహెబ్,హాఫిజ్ అకీల్ సాహెబ్,హాఫిజ్ అమీర్,మహమ్మద్ యాకూబ్ తదితర ముఖ్య ఉలేమాలు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి పరామర్శ

## నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6 ( జనం సాక్షి):** మృతురాలి కుటుంబాన్ని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న పరామర్శించారు. మండలంలోని జోజిపేట నారాయణ తండా గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు అంద్ర బాలజోజి అత్తమ్మ కొండవీటి మరియమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. ఆమె మృతదేహంపై బిఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి, బిఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, మాజీ సర్పంచ్ కుండె మల్లయ్య, మండల నాయకులు ములుక సాంబయ్య కవి, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ అధ్యక్షులు కట్టయ్య, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పదవి పోయినా మారని రమణారెడ్డి తీరు

## టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్



**టేకుమట్ల సెప్టెంబర్ 06( జనంసాక్షి ):**నిన్న భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఘటనా తీవ్రంగా ఖండించిన కోటగిరి సతీష్ గౌడ్.రెండుసార్లు భూపాలపల్లి నియోజకవర్గంలో చేయి గుర్తుపై ఎన్నికైన మీకు సభ్యత సంస్కారము ఉందా అని అడుగుతా ఉన్నాం.అధికారం లేకుండా ఉండలేరా మీరు.2018 ఎలక్షన్లో ఆనాడు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయి భూపాలపల్లి నియోజకవర్గంలో నువ్వు చేసిన విధ్వంసం అంతా ఇంత కాదు దాన్ని ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదు.ఇసుక క్వారీల సప్లై పై వచ్చే కమిషన్లకు కక్కుర్తి పడి వెంకటరావుపల్లిలో కాల్వపల్లిలో ఇసుక క్వారీలు ఇచ్చి వేలాది లారీలు ఈ ప్రాంతం నుండి ఇసుక తరలించి అమాయకుల ప్రాణాలు తీసిన నీ పాలనను ఇంకా ఎవరు మర్చిపోలేదు. అలాగే ఆరుగాలం పండించిన రైతుల కష్టాన్ని మిల్లర్లతో కుమ్మక్కై నాడు క్వింటాల్ కి పదికిలోల చొప్పున దోచుకున్న పరిపాలన నీది.అదే మా నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భూపాలపల్లి నియోజకవర్గంలోనే ఇసుక క్వారీలు లేకుండా చేసి లబ్ధిదారులకు ఫ్రీ ఇసుక చేసి తక్కువ ధరలో అందిస్తున్న పేద ప్రజల పక్షపాతి గండ్ర సత్తన్న. రైతుల పక్షాన నిలబడి 41 కిలోతో మిల్లర్లతో మాట్లాడి దిగుమతి చేయించిన రైతుల పక్షాన నిలబడ్డ రైతు పక్షపాతి గండ్ర సత్యనారాయణ రావు పదవిలేకుండా బతకలేని గండ్ర వెంకటరమణారెడ్డి.గతం మర్చిపోయిన గండ్ర వెంకటరమణారెడ్డి.నీ వినాశనానికి కేరాఫ్ అడ్రస్ ని ఊర్వశి థియేటర్ గతం మరిచిపోయినవ గండ్ర వెంకటరమణారెడ్డి నువ్వు అధికారంలో ఉన్నప్పుడు 2023 ఎన్నికల ప్రచారంలో భాగంగా అప్పటి పిసిసి అధ్యక్షుడు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భూపాలపల్లి ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నీవు ఇదే నీ థియేటర్ నుండి రాళ్ల దాడి.కోడిగుడ్ల దాడి మా నాయకులపై చేపిచ్చి మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించిన సంగతి నువ్వు మర్చిపోయిన భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదు.ఇప్పటికైనా మీ పద్ధతి మార్చుకోకుంటే సరైన సమయంలో తప్పకుండా మీకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని హెచ్చరిస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వైనాల రవీందర్.యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్.సర్పంచులు అంబాల కిరణ్.కుర్రె మల్లయ్య.తోట సాగర్.మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్.మాజీ ఎంపీటీసీ పోల్దాసరి రాజేశం.మండల నాయకులు కోరే చందు గొల్లపల్లి వెంకటేశ్వర్లు.ఆరేపల్లి తిరుపతి.ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఇరవెన అజయ్.యూత్ కాంగ్రెస్ నాయకులు నాగుల నరేందర్.భాషవేణి రాజేందర్.అప్పం విష్ణు మాదం శివ అంతనగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో మరిన్ని సేవలందించాలి

## ఉత్తమ ప్రిన్సిపాల్ గా అవార్డు గ్రహీత పింగిలి శ్రీనివాస్ కు బీజేపీ నాయకుల శుభాకాంక్షలు



**గూడూరు,సెప్టెంబర్06 (జనం సాక్షి):**భవిష్యత్తులో విద్యార్థులకు విద్యారంగంలో మరెన్నో ఉత్తమ మైన సేవలు అందించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్ కొనియాడారు. ఆదివారం గూడూరు మండల కేంద్రంలోని అరబిందో హైస్కూల్ కు చెందిన పింగిలి శ్రీనివాస్ కు ఉత్తమ ప్రిన్సిపాల్‌గా అవార్డు అందుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు రాంబాబు నాయక్,మండల అధ్యక్షులు రాసమల్ల వేంకటేశ్వర్లు ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కారించినారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను, విద్యార్థుల అభివృద్ధికి చేస్తున్న కృషిని బీజేపీ నాయకులు అభినందించారు.ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డు అందుకోవడం గూడూరు మండలానికే గర్వకారణమని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకుని,విద్యారంగంలో మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చెల్పూరి శ్రీశైలం,పడాల నాగరాజు,కోరే అనిల్,దేశ్ సురేష్,సంపత్,గడీల రాజు తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణ అధ్వాన్నం..!

- అపరిశుభ్రత, విరిగిన దోర్లు
- నిరుపయోగంగా ఉన్న పరిస్థితి పట్టించుకోని మున్సిపల్ అధికారులు
- ఇప్పటికైనా కమిషనర్ తగిన విధంగా స్పందించాలి
- కోరుతున్న నగర ప్రజలు




**వరంగల్ బ్యూరో, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)** వరంగల్ నగర ప్రజలు ఆ ఒక్కటికి, ఆ రెండింటికి ఇబ్బందులు పడకుండా ఉండాలని సత్సంకల్పంతో ప్రభుత్వాలు నగర పరిధిలోని పలు ప్రధానమైనటువంటి సెంటర్లలో పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం చేశారు. కొంతకాలం మెయింటెనెన్స్ బాగానే ఉంది. తర్వాత తర్వాత పబ్లిక్ టాయిలెట్స్ ను పట్టించుకున్న నాథుడే లేడు. మొదట పే అండ్ యూస్ కింద దళిత సొసైటీస్, ట్రాన్స్ జెండర్స్, ఇతర సంస్థలతో తో వీటి నిర్వహణ కొనసాగింది. కానీ పే అండ్ యూస్ చేసేవారు కనిపించకపోవడంతో వాటిని మెయింటెనెన్స్ చేయడం కూడా కష్టంగా మారింది. దీంతో పబ్లిక్ టాయిలెట్స్ అపరిశుభ్రంగా మారడంతో పాటు ఇబ్బందికరంగా మారాయి. వరంగల్ నగరంలో దాదాపు 81 ప్రాంతాల్లో ఇలాంటి పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మాణం చేశారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నా వాటి నిర్వహణలో ఇబ్బందులు తలెత్తడంతో వాటిని గాలికి వదిలేశారు. దీనికి నిదర్శనంగా వరంగల్ అండర్ రైల్వే గేట్‌లోని రంగసాయిపేట వాటర్ ట్యాంక్ వద్ద నిర్మించినటువంటి పబ్లిక్ టాయిలెట్స్ మెయింటెనెన్స్ లేక నిరుపయోగంగా ఉన్నాయి. అంతేకాకుండా ఒక టాయిలెట్ కు ఉన్నటువంటి డోర్ విరిగిపోయి అందులో పడిపోయినటువంటి పరిస్థితి కనిపిస్తుంది. అలాగే పబ్లిక్ టాయిలెట్స్‌లో వాటర్ రాకపోవడం కూడా కనిపిస్తుంది. పబ్లిక్ టాయిలెట్స్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి కానీ ఇలా నిరుపయోగంగా ఉండడంపై గతంలో వరంగల్ మున్సిపల్ గ్రీవెన్స్‌లో పలువురు ఫిర్యాదు చేసినటువంటి పరిస్థితులు కూడా ఉన్నాయి. అయినా కూడా సంబంధిత అధికారులు పట్టించుకున్న పరిస్థితి లేదు. ప్రధాన రహదారులతో పాటు, ఎక్కువ జనాభా ఎక్కడ ఉంటుందో ఆయా ప్రాంతాల్లో ఇలాంటివి నెలకొల్పిన కూడా వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో అవి ఎందుకు పనికిరాని వాటిలాగా కనిపిస్తున్నాయి. ఒక చారిత్రకమైనటువంటి వరంగల్ నగరంలో నగర ప్రజలతోపాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలి అనుకుంటే అవి నిరుపయోగంగా ఉండడం తో తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై మున్సిపల్ కార్పొరేషన్ సీఎం హెచ్ వో రాజారెడ్డిని అడుగగా పబ్లిక్ టాయిలెట్స్ విషయం కమిషనర్ దృష్టిలో ఉందని, వాటిని సక్రమంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకునే పరిస్థితి ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికైనా వరంగల్ నగర పాలక సంస్థ అధికారులు, సంబంధిత సిబ్బంది పబ్లిక్ టాయిలెట్స్ విషయంలో ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ తీసుకొని అవి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండేలా చూడాలని నగర ప్రజలు కోరుతున్నారు.

## స్పెషల్ క్యాంపెయిన్ డే పలు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**సిర్పూర్ టి, సెప్టెంబర్ 06(జనం సాక్షి):** ఓటరు జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంలో భాగంగా, ఆదివారం మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని పోలింగ్ కేంద్రాల లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణనో మ్యాపింగ్ హియరింగ్ అనామలీస్ నోటీసుల జారీ ప్రక్రియపై అక్కడ అందుబాటులో ఉన్న అధికారులతో, సబ్ కలెక్టర్, సుదీర్ఘంగా సమీక్షించారు. అనంతరం సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు, పొరపాట్లకు తావులేకుండా పరిశీలన ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం అర్హులైన వ్యక్తులందరికీ నోటీసులు అందజేయాలని, వారి నుంచి వచ్చే అభ్యంతరాలు, వివరణలను క్షుణ్ణంగా పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పిస్తున్న కనీస వసతులు, సౌకర్యాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. బూత్ స్థాయి అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని, ఓటరు జాబితా నమోదు, సవరణలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన సమీక్షా కార్యక్రమంలో తహసీల్దార్ మొహమ్మద్ రహీముద్దీన్, బీఎల్ఓ సూపర్ వైజర్లు, పోలింగ్ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంఈఓ రమేష్‌ను సన్మానించిన బెలిదె వెంకన్న

### ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు




**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంలో శనివారం రాత్రి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర నాయకు డు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికారప్రతినిధి బెలిదె వెంకన్న అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారి కుసుమ రమేష్ ను,ఉపాధ్యాయుడు యాద శ్రీనివాసును ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో బెలిదె వెంకన్న,వైశ్య ఫెడరేషన్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బెలిదె వెంకన్న మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో,విద్యార్థుల భవిష్య త్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. విద్యార్థులకు విద్య తో పాటు క్రమశిక్షణ, నైతిక విలువల పట్ల, సమాజం పట్ల బాధ్యతను నేర్పుతున్న ఉపా ధ్యాయుల సేవలు అభినందనీయమని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

### దావెరా అనిల్ కుమార్



**దేవరుప్పుల, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** ధరావత్ తండాకు చెందిన కాంగ్రెస్ నాయకుడు భూక్యా రవి మృతి విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించి నివాళులర్పించారు. అలాగే పెద్దమడూరు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి నరసింహ అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో ఇనుముల నాగరాజు, భూక్య సజ్జన్, మహమ్మద్ జాకీర్, ధరావత్ తండా సర్పంచ్ అనిత రవీందర్, కిరణ్, భానోత్ భాస్కర్, యాదా, నునావత్ నరసింహ, బికోజి, సావిత్రి, గనుపాక నరసయ్య, పెండ్యాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కట్టుకోండి సంతోషం వ్యక్తం చేయండి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి రాజయ్య



**మహా ముత్తారం సెప్టెంబర్ 06(జనం సాక్షి)** ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకొని మీ కలలు సహకారం చేసుకోవాలని సంతోషం వ్యక్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి రాజయ్య అన్నారు. ఆదివారం మంత్రి గారి ఆదేశాల మేరకు మండలంలోని కొర్లకుంట గ్రామంలో గ్రామానికి చెందిన ముక్కెర రకమల ఇందిరమ్మ ఇంటి కోసం భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి రాజయ్య పాల్గొని ప్రారంభించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారులందరూ భూమి పూజలు చేసుకుని గృహ నిర్మాణం చేపట్టాలని పార్టీ అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి బెల్లంకొండ కిష్టయ్య, మాజీ వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ముక్కెర రాజమల్లు గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రంగు భరత్, సీనియర్ నాయకులు ముక్కెర రామ్ నారాయణ గౌడ్, వెంకటస్వామి గౌడ్, రాజు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో నాబార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు




**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 6(జనం సాక్షి ):-** ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో వన సమాఖ్య నాబార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని రాచపల్లి మహిళా సమాఖ్య లీడర్ కే. సంధ్యారాణి అన్నారు. వన సమాఖ్య సీ.ఈ.ఓ.డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బీడు భూములను సాగు భూములుగా మార్చి మామిడి, నిమ్మ, టేకు, జామ మొక్కలను నాటించి సస్యశ్యామలంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. గిరిజనపేద రైతులకు మోటార్లు, పైపులు,ఆయిల్ ఇంజన్లు అందజేస్తూ, ఒంటరి మహిళలకు ఉపాధి కల్పిస్తూ ఆదివాసీల అభివృద్ధి కి ఎంతగానో కృషి చేస్తున్నారని తెలిపారు. ఆదివాసీ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సీఈఓ డి. శ్రీనివాసరావుకి ప్రత్యేక కృతజ్ఞతలు రాచపల్లి ప్రజలు తెలిపారు.

# బాలామృతంలో విష గుళికలు.. పాడి గేదె మృతి

## విష గుళికలు కలిపిన బాలామృతం తిని గేదె మృతి

**సెప్టెంబర్ 06:(జనం సాక్షి )-గోవిందరావుపేట:**అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారుల ఎదుగుదల కోసం అందించే బాలామృతాన్ని పురుగుల నివారణకు ఉపయోగించడం తీవ్ర కలకలం రేపుతోంది. మండలం లోనీ దుంపిల్లగూడెం గ్రామంలో బాలామృతంలో విష గుళికలు కలిపి పామాయిల్ తోటలో విషపు ఎరగా ఉంచగా.. దానిని తిన్న గేదె మృతి చెందిన ఘటన వెలుగులోకి వచ్చింది.గ్రామానికి చెందిన ఎర్రబోయిన కొమురయ్య కు చెందిన పాడి గేదె (సుమారు లక్ష రూపాయల విలువ గలది) రోజువారీగా మేత కోసం గ్రామ సమీపంలోని పామాయిల్ తోట వైపు వెళ్లింది. అక్కడ చెట్ల మొదళ్ల వద్ద ఉంచిన బాలామృతంలో కలిపిన విష గుళికల ఎర ను గేదె తినడంతో తీవ్ర అస్వస్థతకు గురై మృతి చెందినట్లు సమాచారం.పామాయిల్ చెట్లకు వేరు పురుగు సోకడంతో నివారణ చర్యల్లో భాగంగా ఓ రైతు అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పంపిణీ చేసే బాలామృతాన్ని సేకరించి, అందులో విష గుళికలు కలిపి చెట్ల మొదళ్ల వద్ద ఉంచినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇటీవల గోవిందరావుపేటలో బాలామృతం విషయంలో చోటుచేసుకున్న ఘటనను ప్రజలు మరువకముందే తాజాగా దుంపిల్లగూడెంలో అదే తరహాలో విష గుళికలు కలిసిన బాలామృతం కారణంగా పాడి గేదె మృతి చెందడం ఆందోళన కలిగిస్తోంది. పిల్లల ఆరోగ్యం, పశువుల ప్రాణాలకు ముప్పు కలిగించేలా బాలామృతాన్ని ఇలా వినియోగించడంపై అధికారులు తక్షణమే స్పందించి, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.గేదె మృతికి కారణమైన రైతుపై చర్యలు చేపట్టాలి. ఎర్ర బయిన కొమురయ్యపామాయిల్ తోట చుట్టూ కంచె ఏర్పాటు చేసుకోకుండా బాలామృతం లో విషపు గుళికలు కలిపి ఉంచడం వల్ల గేదె తిని మృతి చెందడం జరిగింది. అంతేకాక సదరు రైతు మాగాణి భూమి సర్వే నెంబర్ను







అధికారులకు ఇచ్చి ఫామ్ ఆయిల్ మొక్కలు తెచ్చుకొని మరో భూమిలో మొక్కలు నాటి అటు ఉద్యానవన శాఖ అధికారులను ఇటు ఉపాధి హామీ పథకం అధికారులను మోసం చేశారు. దీనిపై విచారణ జరిపి నాకు జరిగిన అన్యాయం మరొకరి జరగకుండా నివారించాలి. ఈ విషయమై ఇప్పటికే స్థానిక పసర పోలీస్స్టేషన్లో మరియు ప్రజావాణిలో కూడా నాకు జరిగిన అన్యాయాన్ని వివరించాను. అసలు బాలామృతం ఆ రైతుకు ఎలా వచ్చింది అన్నదానిపై సమగ్ర విచారణ జరపాలి. అందుకు బాధ్యులైన వారిపై చర్యలు చేపట్టాలి.

# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

## కాటారం డీఎస్పీ ఏ.సూర్యనారాయణ

**కాటారం సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** కాటారం యోగా సాధనతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని కాటారం డీఎస్పీ ఏ.సూర్యనారాయణ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని ఆదర్శ హైస్కూల్లో జిల్లా యోగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు జనగామ కరుణాకర్ రావు, జిల్లా అథ్లెటిక్స్ చైర్మన్ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన పోటీల బహుమతి ప్రధానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ వయస్సు కేటగిరీల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలు బంగారు, రజత , కాంస్య పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ చిన్న వయస్సు నుంచే పిల్లలు యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని సూచించారు. యోగా కేవలం శారీరక వ్యాయామం మాత్రమే కాదని, మనస్సును ప్రశాంతంగా ఉంచి ఒత్తిడిని తగ్గించేందుకు దోహదపడే సాధనమని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, యోగాపై కూడా ఆసక్తి పెంచుకోవాలని, తద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవచ్చని అన్నారు. జిల్లా స్థాయిలో ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో యోగా పట్ల మరింత ఆసక్తి, పోటీతత్వం పెరుగుతుందని తెలిపారు. అంతకుముందు జిల్లా స్థాయి



యోగాసన పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి సర్పంచ్ పంతకాని సదవలి, ఏఎంసీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, సిడిపిఓ రాధిక, ఎస్సై శ్రీనివాస్ లు ప్రారంభించారు. కార్యక్రమంలో యోగా అసోసియేషన్ సెక్రెటరీ ఆత్మకూరి కుమార్ యాదవ్, జనరల్ సెక్రెటరీ బుడిమే కుమార్, యోగా గురూజీలు వావిళ్ళ కిష్టయ్య, వావిళ్ళ మహేందర్, ఎడ్ల మధు, ఎడ్ల రాము, గౌరోజు సదానందం, కుమార్ యాదవ్, శ్రీనివాస్, వనిత, గోపాల్, మీనా, శ్రీలత రెడ్డి, డాక్టర్ రఫీ, రాజబాపు, నాగరాజు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 10న ఛలో హైదరాబాద్‌ను జయప్రదం చేయండి

## టి.ఎస్ యూ టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి జనార్ధనా చారి

**మారిపె. సెప్టెంబర్ 6(జనం సాక్షి)**రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారంతో పాటు న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 10న తలపెట్టిన ఛలో హైదరాబాద్ బహిరంగ సభను జయప్రదం చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నందిగామ జనార్ధనా చారి పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఆయన మాట్లాడారు తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి జిల్లా నుండి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పెద్ద ఎత్తున తరలి రావాలన్నారు.ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఇప్పటికే పలు దశల్లో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సి పి ఎస్ రద్దు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీకి అనుగుణంగా వెంటనే ఓపిఎస్ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు పీఆర్సీ , పెండింగ్ డీఏల చెల్లింపు, ఉద్యోగుల పెండింగ్ బిల్లుల పరిష్కారం, ఆరోగ్య పథకం అమలు, తదితర సమస్యలపై ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో



జాప్యం చేస్తే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు ఉద్యోగుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఐక్యంగా ఉద్యమిద్దాం.. సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లో కదం తొక్కుదాం" అని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో డోర్నకల్ టీ ఎస్ యూ టి ఫ్ అధ్యక్షులు యం.డి.అబ్దుల్ అజీజ్ మరిపెడ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు లింగా నాయక్ , ప్రభాకర్ రావు లు, గోవర్ధన్,మంగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# పేదల ఇంటి కల సాకారం దిశగా అడుగు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి దావెరా అనిల్ కుమార్ కృతజ్ఞతలు



**దేవరుప్పుల, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికను ఎలాంటి రాజకీయ జోక్యానికి తావులేకుండా లక్కీ డ్రా ద్వారా పారదర్శకంగా నిర్వహించడం అభినందనీయమని మండల కాంగ్రెస్ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్ అన్నారు. నిజమైన అర్హులైన పేదలకు ఇళ్లు దక్కేలా చర్యలు తీసుకోవడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ చేపట్టిన పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డికి మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయ నాటకాలకు చరమగీతం తప్పదు

## టీఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):** భూపాలపల్లి అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటాపోటీ ఆందోళనలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడాన్ని ఖండిస్తున్నామని, ఇలాంటి రాజకీయ నాటకాలకు చరమగీతం తప్పదని తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ అన్నారు. భూపాలపల్లిలో ఆదివారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు పూర్తయిన సందర్భంగా సంబరాలు చేసుకోవడం కంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్, బీసీ సబ్ ప్లాన్ వంటి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజలను పట్టించుకోని బీఆర్ఎస్ ఇప్పుడు రోడ్లపైకి రావడం విడ్డూరమని విమర్శించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను రాజకీయ పావులుగా వాడుకోవడం ఆపాలని, బహుజనులు మేల్కొంటే రెండు పార్టీల పునాదులు కదులుతాయని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్పీ నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, మోటపోతుల సమ్మయ్య, సురేందర్ స్వామి, కొత్తపల్లి అజయ్, బండారి సురేష్, మహ్మద్ అజారుద్దీన్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శం

## ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):** సింగరేణి కార్మికుల హక్కుల పోరాట యోధుడు కామ్రేడ్ కొమురయ్య ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవన్ లో కొమురయ్య 30వ వర్ధంతి వేడుకలు బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. భూపాలపల్లి ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్మెంట్లలోనూ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ నల్ల నేలన పొడిచిన ఎర్ర పొద్దు కొమురయ్య అని, కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడి కార్మికుల జాతిపితగా నిలిచారని కొనియాడారు. ప్రస్తుతం కార్మికులు పొందుతున్న పెన్షన్ సదుపాయం కొమురయ్య సాధించిందేనని గుర్తు చేశారు. ఆయన పోరాట స్ఫూర్తితో రాబోయే రోజుల్లో హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మాతంగి రామచందర్, సుధాకర్ రెడ్డి, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం

- ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాలతో కార్యక్రమం
- తహసీల్దార్ వెంకటస్వామి, సర్పంచ్ చీదురు శంకర్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కార్డుల అందజేత



పర్వతగిరి సెప్టెంబర్ 6 జనం సాక్షి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి తహసీల్దార్ వెంకటస్వామి, పర్వతగిరి గ్రామ సర్పంచ్ చీదురు శంకర్ ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింత సులభంగా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుంది

- 38 మంది బాధితులకు 18.15 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
- పాలడుగు వెంకటకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**గోవిందరావుపేట సెప్టెంబర్06( జనం సాక్షి):** ఆపదలో ఉన్నవారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని వెంకటకృష్ణ పాల్గొని నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.18,15,500 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పాలడుగు వెంకటకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ.. అనారోగ్యంతో వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసా కల్పిస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. మంత్రి సీతక్క ప్రత్యేక చొరవతో నియోజకవర్గంలోని అర్హులైన బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, కష్టకాలంలో వారికి తోడుగా నిలవడమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమని అన్నారు. ప్రజల కష్టాల్లో తోడుగా నిలవడమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం. అర్హత ఉన్న ప్రతి బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తాం” అని పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య గార్లతో పాటుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం
- కాంగ్రెస్ పార్టీలోకి చేరిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనం సాక్షి) :** హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్‌కి చెందిన బిఆర్ఎస్ బీజేపీ నాయకులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై ప్రజల్లో నమ్మకం మరింత పెరుగుతోందని, కాంగ్రెస్ కుటుంబంలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు మండల డబ్ల్యూజేఐ కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తొర్రూరు , సెప్టెంబర్ 06(జనం సాక్షి) :** తొర్రూరు వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూజేఐ) తొర్రూరు మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అడహాక్ కన్వీనర్ హనుమండ్ల రామకృష్ణారెడ్డి, కో-కన్వీనర్ కొండి సాయికిరణ్, జిల్లా కమిటీ సభ్యుడు జగన్‌రెడ్డి హాజరయ్యారు.మండల అధ్యక్షుడిగా నాగరబోయిన అశోక్, ఉపాధ్యక్షుడిగా కుంభం మహేష్, ప్రధాన కార్యదర్శిగా తండా హరీష్, కోశాధికారిగా భరత్, సహాయ కార్యదర్శిగా వీరన్న, సభ్యుడిగా అంకం సురేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా హనుమండ్ల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం సంఘం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత, సంక్షేమ పథకాలు తదితర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాపోలు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనగా ఎన్నికైన అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు సింగారపు రమేష్

**సన్మానించిన ఎమ్మార్పీఎస్ భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ**



పర్వతగిరి సెప్టెంబర్ 06 (జనం సాక్షి) పర్వతగిరిమండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నూతనంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా సింగారపు రమేష్ ఎన్నికైన సందర్భంగా ఎంఆర్పిఎస్ భువనగిరి జిల్లా ఇన్చార్జి బిర్రు మహేందర్ మరియు మాసాని గోపాల్ ఆధ్వర్యంలో సింగారపు రమేష్ ఘనంగా సన్మానించినారు తదనంతరం నూతనంగా ఎన్నికైన ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా బొట్ల కుమార్ మాదిగను మరియు పట్టణ అధ్యక్షుడు చిన్న పెల్లి శ్రీనివాసను శాలువా బొక్కలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపఅధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ, మాజీ గ్రామ అధ్యక్షులు చిన్నపెల్లి వెంకన్న బొట్ల భాస్కర్ మాదిగ, బొట్ల భాస్కర్ మాదిగ, బొట్ల వెంకన్న మాదిగ, చల్లా రాజు మాదిగ,గాడిపెల్లి చేరాలు మాదిగ, అర్షం కుమారస్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**బచ్చన్నపేట సెప్టెంబరు 6( జనం సాక్షి):** జనగామ జిల్లా భట్రాజు సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇద్దరు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది, శ్రీ వ్యాసభట్టు శ్రీనివాస రాజు రిటైర్డ్ ఉపాధ్యాయులు జనగామ వ్యాసభట్టు గిరిధర్ రాజు ఘనపూర్ ఘనంగా శాలువా మెమొంటోతో సత్కరించారు , ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా భట్రాజు సంఘం అధ్యక్షులు భాస్కరుని పృథ్వీరాజు, ప్రధానకార్యదర్శి అంబటి కిషనరాజు, జిల్లా ఉపాధ్యక్షులు సింగభట్టు నర్సింహరాజు, జిల్లా ప్రచారకార్యదర్శి చెన్నమాధవుని సుదర్శనరాజు సంఘ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజు మాట్లాడుతూ ఎంతో మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి దిశానిర్దేశం చేసే ఉపాధ్యాయులను గౌరవించడం అనేది ఒక మంచి సంప్రదాయం ఇలాగే ప్రతి సంవత్సరం ఉపాయాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా భట్రాజు సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలియచేశారు.

# బోనాల పండుగకు సకల సౌకర్యాలు

## సర్పంచ్ అల్వాల నరసింహరావు



**బచ్చన్నపేట సెప్టెంబర్ 6 ( జనం సాక్షి):** బచ్చన్నపేట పట్టణ ప్రజలకు బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ దేవాలయాల ముందు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సకల సౌకర్యాలు ఏర్పాటు చేశామని గ్రామ సర్పంచ్ అల్వాల నర్సింగరావు అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బచ్చన్నపేట గ్రామ పరిధిలోని అన్ని పోచమ్మ తల్లుల ఆలయాలకు పెయింటింగ్ వేయించి, లైటింగ్, మంచినీటి సదుపాయం తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని పోచమ్మ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం సుమారు రూ.30,000/- నా సొంత ఖర్చులతో మంచినీటి మినీ ట్యాంక్‌ను నిర్మించడం జరిగిందన్నారు. ఈ బోనాల పండుగ సందర్భంగా పోచమ్మ తల్లి ఆశీస్సులతో గ్రామ ప్రజలు, భక్తులందరూ సుఖసంతోషాలతో, సంపూర్ణ ఆరోగ్యాలతో, పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, మన బచ్చన్నపేట గ్రామం ఎల్లప్పుడూ చల్లగా, సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు గ్రామ ప్రజలకు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం







**రెబ్బెన, సెప్టెంబర్06( జనం సాక్షి):** విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఉత్తమ బోధన అందిస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రెబ్బెన మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. మండల విద్యాధికారి ఎం. వెంకటేశ్వర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులకు అవార్డులు అందజేసి సత్కరించారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ కాంప్లెక్సుల ప్రధానోపాధ్యాయులు, అవార్డు గ్రహీతలు, పిఆర్‌టియుటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాండూర్‌లో బస్టాండ్ నిర్మించాలి



**తాండూర్, సెప్టెంబర్ 06 (జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా తాండూరు మండల కేంద్రంలో కనీస బస్ షెల్టర్ లేదా ఆర్టీసీ బస్టాండ్ లేకపోవడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల కేంద్రం మీదుగా ప్రతిరోజు పదుల సంఖ్యలో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులు నడుస్తున్నప్పటికీ, ప్రయాణికులు నిలబడటానికి నీడ కరువైందని పేర్కొన్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో భారీ వర్షాలు పడినప్పుడు తలదాచుకోవడానికి చోటు లేక పాఠశాలలు, కాలేజీలకు వెళ్లే విద్యార్థులు, మహిళలు, వృద్ధులు పూర్తిగా తడిసిపోతున్నారని ఆవేదన చెందారు. రోడ్డు పక్కన చేరే బురద నీరు వాహనాలు వెళ్లేటప్పుడు ప్రయాణికులపై పడుతోందని, తీవ్ర ఇబ్బందుల నడుమ బస్సులు ఎక్కాల్సి వస్తోందని తెలిపారు. అలాగే వేసవి కాలంలో 45 డిగ్రీల మండుటెండలో రోడ్డుపైనే గంటల తరబడి నిలబడాల్సి వస్తోందని, కనీసం తాగడానికి మంచినీటి వసతి కూడా లేదని మండిపడ్డారు.రాత్రి వేళల్లో కనీస మహిళా ప్రయాణికులు తీవ్ర అభద్రతాభావానికి గురవుతున్నారని, ప్రధాన రహదారిపైనే ప్రయాణికులు నిలబడటం వల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయాందోళన చెందుతున్నారు. మాదారం, రెచిని, అబ్బాపూర్, పెగడపల్లి తదితర గ్రామాల ప్రజల రవాణా అవసరాలను గుర్తించి, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు టీజీఎస్ఆర్టీసి, నేషనల్ హైవే ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తాండూరు ఐబీలో ఆధునిక హంగులతో కూడిన బస్ షెల్టర్ లేదా నూతన బస్టాండ్ భవనాన్ని నిర్మించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ నేతల అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండించిన బిఆర్ఎస్ నాయకుడు తాడూరి రఘు



**ఏటూరునాగారం,సెప్టెంబర్ 06(జనంసాక్షి).** హామీలు అమలు చేయలేక కేసీఆర్ పై బురద జల్లడమే కాంగ్రెస్ నైజం, చిటమట రఘు విమర్శలకు తాడూరి రఘు ఘాటు కౌంటర్, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలైనా ప్రజలకు ఇచ్చిన "ఆరు గ్యారెంటీలు", 420 హామీలను అమలు చేయడంలో తీవ్రంగా విఫలమైందని, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికే ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు మరియు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పై అవాకులు చవాకులు పేలుతున్నారని బిఆర్ఎస్ నాయకుడు తాడూరి రఘు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**చిటమట రఘు చేసిన అసత్య ఆరోపణలకు తాడూరి రఘు ఇచ్చిన కౌంటర్**

తెలంగాణను పదేళ్ల పాటు ప్రగతిపథంలో నడిపి, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఎడారిలాంటి భూములను సస్యశ్యామలం చేసి, రైతుబంధు, రైతుభీమా, 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చిన మహానాయకుడు కేసీఆర్ గారు. ప్రజల గుండెల్లో ఉన్న నాయకుడి గురించి చిటమట రఘు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. ప్రజా సమస్యలపై కేటీఆర్, హరీష్ రావు పోరాటం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరిస్తే, ప్రజల తరపున గళమెత్తి నిలదీస్తున్న కేటీఆర్, హరీష్ రావు పై విమర్శలు చేయడం కాంగ్రెస్ దివాళాకోరుతనానికి నిదర్శనం. పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనే సంక్షేమం మరియు ఉద్యోగాలు బిఆర్ఎస్ పాలనలోనే లక్షలాది ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం. కాంగ్రెస్ ఇస్తున్న నోటిఫికేషన్లు కూడా కేసీఆర్ వేసిన పునాదులే. నిరుపేదల కోసం లక్షలాది డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి ఉచితంగా ఇచ్చింది బిఆర్ఎస్ ప్రభుత్వమే. గురుకుల విద్య ద్వారా ప్రతి పేద విద్యార్థికి కేజీ టు పీజీ స్థాయిలో నాణ్యమైన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించాం. దళితబంధు ద్వారా ప్రతి దళిత కుటుంబానికి రూ. 10 లక్షల ఉచిత ఆర్థిక సాయం అందించిన చరిత్ర బిఆర్ఎస్ ది, తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు, రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించడంతో పాటు, తెలంగాణ దశాబ్ది ఉత్సవాల వేళ ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా అమరుల స్మారక చిహ్నాన్ని నిర్మించి గౌరవించింది. ప్రగతి భవన్ కంచెలు తెంచడం కాదు, ముందు కాంగ్రెస్ తెచ్చిన కరెంట్ కోతలు, యూరియా కొరత, విత్తనాల కష్టాల నుంచి రైతులను కాపాడాలి. ప్రజా సచివాలయం అని చెప్పి ప్రజల కష్టాలను పట్టించుకోకుండా చిటమట రఘు లాంటి నాయకులు కాలయాపన చేస్తున్నారు. పదవుల కోసం కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ పై అసత్య ఆరోపణలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని, కాంగ్రెస్ మోసపూరిత కబుర్లను ప్రజలు నమ్మరని తాడూరి రఘు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తిలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

### జారుడు స్తంభం ఎక్కి ఉట్టి కొట్టిన యాదవులు



పాలకుర్తి,సెప్టెంబర్ 06 (జనంసాక్షి) మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా యాదవులు అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక పంచగుళ్ల ఆవరణలో ఓంకారేశ్వర స్వామి ఆలయం ఎదురుగా యాదవ కులస్తులు జారుడు స్తంభాన్ని (ఇనుప పైపును) తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి స్వామివారి రథోత్సవం పంచ గుల్ల దేవాలయం వరకు భక్తుల పూజల మధ్య సాగింది. ఈ రథోత్సవంలో భక్తులు స్వామివారికి మంగళ హారతులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం నుంచి ఆలయ అధికారులు అంద చేసిన కొంత నగదును స్తంభం పైనకట్టి, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. కత్తుల సోమన్న అనే యువకుడు జారుడు స్తంభం పైకి ఎక్కి నగదును తీయడంతో ఘట్టం ముగిసింది. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమంలో యాదవ కుల పెద్ద గొల్ల సలేంద్ర సోమన్న యాదవ్ పాల్గొని ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు అత్యధిక సంఖ్యలో హాజరై తిలకించారు. ప్రజల కేరింతల మధ్య ఉట్టి కొట్టు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, అర్చకులు డివిఆర్ శర్మ సిబ్బంది రాములు, యాదవ కులపెద్ద సలేంద్ర సోమన్న, సలేంద్ర గట్టయ్య, సలేంద్ర సంపత్. కత్తుల నరేష్. కత్తుల బిక్షపతి.సలేంద్ర సందీప్. కత్తుల రామచందర్.బెల్లి యుగేందర్. సలేంద్ర శ్రీనివాస్. చిలువేరు సంపత్. చిలువేరు సోమయ్య. కత్తుల సొమ్మల్లు. కొంగరి ఐలోని. కొంగరి సంతోష్. బెల్లి దిలీప్. తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో ఘనంగా కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల ప్రజా పాలన విజయోత్సవాలు



**తాండూర్, సెప్టెంబర్ 06(జనం సాక్షి )** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల ప్రజా పాలన పూర్తయిన సందర్భంగా తాండూరు ఐ.బి. సెంటర్‌లో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పట్టెం విష్ణు కళ్యాణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి మరియు బెల్లంపల్లి ఎమ్మెల్యే శ్రీ గడ్డం వినోద్‌ల చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేశారు. అనంతరం కేక్ కట్ చేసి, బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య అతిథులు: శ్రీ సిరంగి శంకర్ (మాజీ ఎంపీపీ)శ్రీ సురేష్ (తాండూరు సర్పంచ్) పాల్గొన్న యూత్ కాంగ్రెస్ నాయకులు:రత్నం ప్రదీప్ (యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి) సన్నీ బాబు (యూత్ కాంగ్రెస్ బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు) అరుణ్ వాల్మీకి (జిల్లా ఉపాధ్యక్షులు)రోహిత్, హరీష్ (నియోజకవర్గ ఉపాధ్యక్షులు) శివకృష్ణ, ప్రవీణ్ (నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు) రాకేష్ (బెల్లంపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు) అరుణ్ (తాండూర్ ప్రధాన కార్యదర్శి) శ్రీధర్ (ఉపాధ్యక్షుడు) పాల్గొన్న సీనియర్ నాయకులు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాదారం-3 సర్పంచ్ రవి, మారిశెట్టి శ్రీనివాస్, మాసాడి తిరుపతి, భూమయ్య, మహేష్, రఫ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీచర్ భూర్క రజితకు అవార్డు ప్రదానం

## హర్షం వ్యక్తం చేసిన ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ



కొత్తగూడ సెప్టెంబర్ 6 జనంసాక్షి :ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడ మండలం రంగప్పగూడెం పాఠశాల ఉపాధ్యాయురాలు భూర్క రజిత ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ను అందుకున్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్, మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను ప్రదానం చేశారు.ఇందులో భాగంగా భూర్క రజిత ఈ పురస్కారాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తగూడ మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ, సువర్ణపాక కృష్ణలు అవార్డు గ్రహీత భూర్క రజితను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎంఈఓ గుమ్మడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును మహోన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. రంగప్పగూడెం పాఠశాలకు చెందిన భూర్క రజిత అవార్డు సాధించడం కొత్తగూడ మండలానికి ఎంతో గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులోనూ ఆమె విద్యా రంగానికి మరిన్ని మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# సెప్టెంబర్ 9న 'చలో హైదరాబాద్' ధర్నాను జయప్రదం చేయండి: సీఐటీయు




తాండూర్, సెప్టెంబర్ 06(జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అసెంబ్లీ సమావేశాల్లో వారికి రూ. 18,000/-ల కనీస వేతనం నిర్ణయించాలని సీఐటీయు జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. తాండూర్ మండలం కొత్తపల్లి గ్రామ రైతు వేదిక వద్ద ఆదివారం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయు) తాండూర్ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద జరగబోయే "చలో హైదరాబాద్" ధర్నాను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సీఐటీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అబ్బోజు రమణ, దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం అంగన్వాడీలకు వెంటనే రూ. 18 వేల వేతనం అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కొత్తగా ప్రవేశపెట్టిన ప్రీ, ప్రైమరీ, పీఎంశ్రీ మొత్తం 4,131 కేంద్రాలను తక్షణమే రద్దు చేసి, ఆ కేంద్రాల బాధ్యతలను అంగన్వాడీలకే అప్పగించాలని డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ వ్యవస్థకు బడ్జెట్ నిధులు పెంచి బలోపేతం చేయాలన్నారు. ప్రధాన డిమాండ్లు: అంగన్వాడీ ఉద్యోగులందరికీ ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలి.ఖాళీగా ఉన్న 15 వేల టీచర్, హెల్పర్ పోస్టులను ఒకేసారి భర్తీ చేయాలి.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ టీచర్స్ ఏరియర్స్, పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి.హెల్పర్ నుండి టీచర్‌గా ప్రమోషన్ పొందిన వారికి రావాల్సిన బకాయిలతో పాటు, గత 24 రోజుల సమ్మె కాలపు వేతనాన్ని చెల్లించాలి.బీఎల్ఓ పెండింగ్ డబ్బులు, ఎన్ఐఆర్ డ్యూటీ అమౌంట్లను వెంటనే క్లియర్ చేయాలి.ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు భానుమతి, జిల్లా నాయకులు వేరోనికా, సత్యవతి, లీలారాణి, సుజాత, విజయలక్ష్మి, ప్రమీల, రాజేశ్వరి మరియు తాండూర్ మండల పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 50 కుటుంబాల ఉపాధికి గండి

# బోట్లకు అనుమతి ఇవ్వాలని మంత్రి జూపల్లికి వినతి పత్రం వేడుకోలు



బాసర, సెప్టెంబర్ 06 (జనం సాక్షి) తమ ప్రాణాలను పణంగా పెట్టి గోదావరిలో గల్లంతైన ఎన్నో శవాలను వెలికితీసి ఇచ్చిన తమకే, ఈరోజు తమ కుటుంబాలు ఆకలితో అలమటిస్తుంటే దిక్కులేకుండా పోయిందంటూ బాసర గంగపుత్రులు మంత్రి జూపల్లి కృష్ణారావు ఎదుట తమ గోడు వెళ్లబోసుకున్నారు. బాసర ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనకు ఆదివారం వచ్చిన మంత్రిని సుమారు 50 కుటుంబాలకు చెందిన గంగపుత్రులు కలిసి వేడుకున్నారు. "అయ్యా, మాకు జీవనాధారమే గోదావరిలో బోట్లు నడపడం. గత కొన్ని రోజుల క్రితం ఒక కుటుంబం గోదావరిలో మునిగి చనిపోయిన ఘటన తర్వాత అధికారులు మమ్మల్ని బోట్లు నడపనివ్వడం లేదు. దీంతో 50 కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాం. కుటుంబం గడవడం కష్టంగా ఉంది. తమకు అనుమతి ఇవ్వండి" అని కన్నీళ్లతో వేడుకున్నారు. "గోదావరిలో ఎవరైనా మునిగి చనిపోతే మా ప్రాణాలను లెక్కచేయకుండా నదిలోకి దిగి శవాలను వెతికి తీసి ఇస్తాం. అధికారులకు ఎన్నోసార్లు సహాయం చేశాం. కానీ ఈరోజు మా ఉపాధి పోయింది. మమ్మల్ని ఆదుకోండి, మళ్లీ యధావిధిగా బోట్లు నడిచేలా చూడండి" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో గంగపుత్రుల ఆవేదనపై మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందించారు. బాసరను పెద్ద ఎత్తున పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, అందులో భాగంగానే బోటింగ్ సౌకర్యాన్ని మరింత మెరుగుపరుస్తామని తెలిపారు. భద్రతా ప్రమాణాలు పాటిస్తూనే, గంగపుత్రులకు న్యాయం జరిగేలా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్ష జరిపి బోట్లకు అనుమతి ఇచ్చేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. మంత్రి హామీతో గంగపుత్రులు ఊరట చెందారు.

# పగిలిన మిషన్ భగీరథ పైప్ లైన్...

## కాలనీలో బురదమయం



కెరమెరి సెప్టెంబర్ 5 (జనంసాక్షి), కెరమెరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలిపోవడంతో ఆ ప్రాంతమంతా బురద మయంగా మారింది. గ్రామపంచాయతీ ట్రాక్టర్ పైప్ లైన్ పైనుంచి వెళ్తుండడంతో పైప్ లైన్ పగిలి నీరు బయటకు ప్రవహిస్తోందని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా బురదగా మారి కాలనీ వాసులు నడవడానికి ఇబ్బందులు పడుతున్నారు. పగిలిన పైప్ లైన్ ను వెంటనే మరమ్మతు చేసి, రోడ్డుపై ఉన్న బురదను తొలగించాలని కాలనీవాసులు అధికారులను కోరుతున్నారు. తాగునీరు వృథాగా పోతుండటంతో అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రాష్ట్ర సిఓపిఏ అధ్యక్షుడిగా సాదం అరవింద్ ఎన్నిక




నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 06, (జనంసాక్షి): రాష్ట్ర ఛాంబర్ ఆఫ్ ఫార్మసీ అసోసియేషన్ అధ్యక్షుడిగా సాదం అరవింద్ ఎన్నికైనట్లు తెలంగాణ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని కెమిస్ట్ భవన్‌లో సభ్యులు సాదం అరవింద్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ఫార్మసిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఫార్మసిస్టుల సంక్షేమం, వృత్తిపరమైన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు.

# కుంటాలలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగా

## అన్నదాత సిద్ధిరాంను సన్మానించిన ఎమ్మెల్యే రామరావు పటేల్



కుంటాల, సెప్టెంబర్ 6(జనం సాక్షి ): మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా భక్తులకు భారీగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన అన్నదాత మానాజీ గారి సిద్ధిరాం ను ముధోల్ నియోజకవర్గ ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పండుగ వేళల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. అనంతరం, శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలను గ్రామంలో అత్యంత విజయవంతంగా నిర్వహించిన సర్పంచ్ జక్కుల గజేందర్‌తో పాటు గ్రామ పెద్దలను ఎమ్మెల్యే రామరావు పటేల్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామం తరపున సర్పంచ్ జక్కుల గజేందర్, జుట్టు లక్ష్మణ్, పడకంటి దత్తు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరికీ ఉండాలి



ఆత్మకూరు, సెప్టెంబర్ 6 (జనం సాక్షి): ఆత్మకూరు ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షుడు ఏరుకొండ రవీందర్ గౌడ్ ఆకాంక్షించారు. ఆదివారం మండల కేంద్రంలోని పోచమ్మ తల్లి ఆలయాన్ని కుటుంబ సమేతంగా సందర్శించి అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలు ఆత్మకూరు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రిలో
# బెడ్ షీట్ల పంపిణీ,పరిశుభ్రత కార్యక్రమం





**కెరమెరి సెప్టెంబర్ 6 (జనంసాక్షి),** కెరమెరి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం నాడు రోగులకు మెరుగైన వసతులు కల్పించే దిశగా బిఆర్ఎస్ నాయకులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఆసుపత్రిలోని రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో వైద్యాధికారులు, సిబ్బంది సమక్షంలో ఆసుపత్రి బెడ్ల కోసం నూతన బెడ్ షీట్లను నాయకులు అందజేశారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని, వ్యర్థాలను స్వయంగా శ్రమించి శుభ్రం చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగులకు వ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాథోడ్ అంబాజీ, కెరమెరి మాజీ ఎంపీపీ అబ్దుల్ కలాం, అగర్వాడ సర్పంచ్ వాడుగురే రోజా,సోనాజి, బిఆర్ఎస్ మండల స్థాయి ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, వాక్యాలు సరి కాదు
## పిఆర్‌టియు మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్



**పెద్దవంగర సెప్టెంబర్ 06(జనం సాక్షి )** సీఎం రేవంత్ రెడ్డి, వాక్యలు సరికాదు పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పిఆర్సి కాలపరిమితి ముగిసి 38 నెలలు కావస్తున్నప్పటికీ మరో రెండు సంవత్సరాలు వేచి చూడాలి అని చెప్పడం సరికాదన్నారు ఇప్పటికే ఆరు డి ఏలు పెండింగ్ ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణ. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా సీపీఎస్‌ను వెంటనే రద్దుచేసి ఒప్స్ ను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఇప్పటికైనా పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకుని దసరా పండుగ నుండి అమలు చేయాలని కోరినారు.అదే విధంగా ఉద్యోగుల ప్రధాన డిమాండ్ల ఐన 317 జి .ఓ . బాధితులను స్వంత జిల్లాలకు పంపించడం, ఎహెస్‌ను సక్రమంగా అమలు చేయడం లాంటి ప్రధాన డిమాండ్లను ఎలాంటి కాల పరిమితి లేకుండా వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా, రాష్ట్ర బాధ్యులు శివరాత్రి అంజయ్య, జిల్లా బాధ్యులు, అనుమాండ్ల సత్యనారాయణ రెడ్డి , బోనగిరి వేణుమాధవ్, శ్రీధర్, కందికొండ సురేందర్, మండల బాధ్యులు శ్రీమతి వాణి, పల్లె రజిత, హైమ, ఉమారాణి, మెహబూబి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**పాలకుర్తి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి)** పాలకుర్తి మండలంలోని దర్దేపల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న దేవగిరి సూర్య ప్రకాష్‌ను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూలు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయుడు విద్యార్థులకు చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేయడం అభినందనీయమని, జిల్లా వ్యాప్తంగా పాలకుర్తి మండలం నుండి సూర్య ప్రకాష్ ఒక్కరే ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల పలు ఉపాధ్యాయ సంఘాలు. జిల్లా, మండల విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు. దర్దేపల్లి సర్పంచ్ గణపురం రేణుక. సురేష్ గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

# నేడు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానోత్సవం

- చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ
- మండల స్థాయిలో 10 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ఎంపిక



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 6 ( జనం సాక్షి ):** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు సోమవారం మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో ఎంపిక చేసిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను అందించి శాలువాలతో ఘనంగా సత్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విధిగా హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు.

**మండల స్థాయికి ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయులు వీరే**

చెన్నారావుపేట మండల స్థాయిలో పదిమందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసినట్లు మండల విద్యాశాఖ అధికారిని పాపమ్మ తెలిపారు. ఆర్ సురేష్ ఎస్ఏ సోషల్ లింగాపురం జిల్లా పరిషత్ పాఠశాల, ఏ రవీందర్ ఎస్ఏ హిందీ భోజేర్వు( బొజ్జాయిలు)ప్రాథమికోన్నత పాఠశాల, పి కట్ట స్వామి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం లింగగిరి, కె మంజుల రాణి ఎస్ జిటి పుల్లయ్యబోడు తండా ప్రాథమిక పాఠశాల, ఎన్ కుమారస్వామి ఎస్ జిటి పాపయ్యపేట ప్రాథమిక పాఠశాల, సిహెచ్ ఈర్య ఎస్ జి టి ప్రాథమిక పాఠశాల జల్లి, ఏ సునీత ఎస్ జిటి తోపనగడ్డ తండా ప్రాథమిక పాఠశాల, వి వేద ప్రకాష్ ఎస్ జిటి ఉప్పరపల్లి ప్రాథమిక పాఠశాల, ఎస్ సత్య పూర్ణిమ ఎస్ జి టి అక్కల్ చెడ ప్రాథమిక పాఠశాల, బి రాజు ఎస్ జిటి అమృతండా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

## మండల వ్యాప్తంగా 1000 రోజుల
# కాంగ్రెస్ అసమర్థ పాలనపైన నిరసనలో భాగంగా అరవ రోజు



**పెద్దవంగర సెప్టెంబర్ 06(జనం సాక్షి )** పరిశుభ్రత ఎక్కడ దోమల నివారణ ఎక్కడ విద్యుత్ పరిస్థితి ఏంటి ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చడం పైన ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందా అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు.ఆదివారం మండల వ్యాప్తంగా 1000 రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలన పైన నిరసనలో భాగంగా ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ.మంచినీటి ట్యాంక్ దగ్గర మిషన్ భగీరథ నీళ్ళు రావటం లేదు. దోమల బెడదతో ప్రజల ఇబ్బందులు కాలువలు, డ్రైనేజీలు, ఖాళీ ప్రదేశాల్లో నీరు నిలిచిపోవడం వల్ల దోమలు పెరిగే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు, ఫాగింగ్, నిల్వ నీటి తొలగింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సైడ్ కాలవలు పరిశుభ్రం చేయాలి దోమల మందు పిచికారి చేయాలి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి అవసరం చెత్త సేకరణ, డ్రైనేజీ శుభ్రత, మురుగు కాలువల నిర్వహణ వంటి పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే ఉంది అని అన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయడం లేదు.డబ్బుల్ బెడ్ రూమ్ ఇండ్లలోకి విద్యుత్ సరఫరా(సుమారు 6 లక్షలు)మంజూరు చేసిన పనులు పూర్తి చేయడం లేదు.ముఖ్యంగా వ్యవసాయానికి విద్యుత్ ఎంతో ఇబ్బందికరంగా ఉంది అని తెలిపారు. ముదిరాజ్ గౌడ కుల సంఘాలకు కమ్యూనిటీ హాలుకు పనులు మంజూరు చేసిన పనులు కొనసాగించటం లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గట్ల లక్ష్మీనారాయణ గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మొగుల గాని హరీష్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి వల్లపు పరమేష్, మాజీ వార్డు సభ్యులు కొయ్యేడి వీరయ్య, ఆవుల సోమన్న ,ఆవుల కొమురెల్లి, ఈదురు వెంకన్న, వార్డు సభ్యులు ఈదురు వెంకన్న ,ఎల్తూరి మహేష్, పాక నరేష్, ఎండి కైరు ,గ్రామ బీసీ సెల్ అధ్యక్షుడు కోతి రాజు, ఎండి అబ్బాస్, కొయ్యేడి మధుసూదన్ ,రాయపెల్లి సత్యనారాయణ ,వల్లపు చంద్రమౌళి, వల్లపు వెంకన్న, పులిగుజ్జు సుధాకర్,ఈదురు యాకయ్య,ఈదురు సోమ్మల్లు ఆకుతోట ఆదిత్య, ఎండి వసీం హమ్, గుంటుక అజయ్ ,గొడుగు యాకేందర్, కోల రాము, గద్దల వెంకటేష్, ఈదురు ప్రభాస్, ఈదురు శివ, నారబోయిన మహేష్, తోట మహేందర్,రాపోలు వెంకన్న, మేడబోయిన నరసింహ, అన్నపురం గౌతం, తిమ్మిడి ఆంజనేయులు, చిప్పల స్వామి, మందపురి హరికృష్ణ,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల పండుగ



**బయ్యారం సెప్టెంబరు 6( జనంసాక్షి)** మండల కేంద్రములోని రంగాపురం గ్రామంలోని ప్రజలు ముత్యాలమ్మ తల్లికి బోనాలతో ఆదివారం మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిసంవత్సరం గ్రామ దేవతకు బోనాలతో మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ గ్రామ పెద్దలు గుండా మధుకర్ రెడ్డి ,బండారి మల్లయ్య, వీరబోయిన భూషయ్య, చల్లగుండ్ల వెంకటనారాయణ, నాయకత్వంలో ముత్యాలమ్మ తల్లికి గ్రామ ప్రజల మంచిని కోరుతూ ఉదయం నుంచి ప్రారంభ మైన మొక్కులు మధ్యాహ్నం వరకు సాగాయి. అనంతరం సాయంకాలం ఆడపడుచులు సాంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన బోనమెత్తి గ్రామంలోని వాడలన్నీ కలియతిరిగి గ్రామ నడిబొడ్డులో ఉన్న బొడ్రాయి వద్దకు చేరారు. అక్కడ గ్రామ పెద్దలు బొడ్రాయికి పూజలు నిర్వహించిన అనంతరం గ్రామ పొలిమేరలో ఉన్న ముత్యాలమ్మ తల్లి వద్దకు చేరి మొక్కులు చెల్లించారు. ఆడపడుచులు పట్టు చీరలతో నెత్తినబోనం ఎత్తి గ్రామంలో చేసిన ప్రదర్శన కన్నుల పండుగగా ఉంది. బోనాల ముందు శివసత్తులు కాలజ్ఞానం చెబుతూ చేసిన నృత్యాలతో ప్రదర్శన ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ కార్యక్రమాన్ని గ్రామపెద్దలు ముందుండి నడిపించారు. స్థానిక గార్ల బయ్యారం సి ఐ రవీందర్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సిబ్బందితో ఆద్యంతం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## సేవా కార్యక్రమాలతో హన్మకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి జన్మదిన వేడుకలు

- భారీ రక్తదాన శిబిరంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు రక్తదానం
- రక్తదాతలకు ఇనగాల ట్రస్ట్ టి-షర్ట్స్ పంపిణీ



**పరకాల సెప్టెంబర్06,(జనం సాక్షి):** హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 58వ జన్మదిన వేడుకలు పరకాల పట్టణంలోని స్వర్ణ ఫంక్షన్ హాల్‌లో పరకాల పట్టణ, మండల మరియు నడికూడ మండలాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సంయుక్త ఆధ్వర్యంలో ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరానికి అపూర్వ స్పందన లభించింది. ఇనగాల వెంకట్రామ్ రెడ్డిపై ఉన్న అభిమానంతో 320 మంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మరియు యువకులు స్వచ్ఛందంగా తరలివచ్చి రక్తదానం చేశారు. రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికీ ఇనగాల ఛారిటబుల్ ట్రస్ట్ తరపున ప్రత్యేకంగా రూపొందించిన టి-షర్ట్స్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ... తన జన్మదినం సందర్భంగా ఇంతటి భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు మరియు అభిమానులు చూపించే ప్రేమాభిమానాలే తన బలమని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గ అభ్యున్నతికి, పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. సమాజానికి ఉపయోగపడేలా ఇంత పెద్ద ఎత్తున రక్తదానం చేసి ఎందరో ప్రాణాలను కాపాడేందుకు ముందుకు వచ్చిన యువతను ఆయన అభినందించారు.వేడుకలకు నియోజకవర్గం నలుమూలల నుండి భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు మరియు ప్రజల కోసం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని ఇనగాల వెంకట్రామ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## నెక్కొండ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్

- విద్యార్థులకు మెరుగైన విద్యా, వసతి సౌకర్యాలు అందించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్



**నెక్కొండ, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా, వసతి సౌకర్యాలను పరిశీలించారు.కలెక్టర్ తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు జరుగుతున్న బోధన, వారి అభ్యసన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారు చదువుతున్న విషయాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం వసతి గదులు, భోజనశాల, వంటశాల తదితర ప్రాంతాలను పరిశీలించారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, వంటశాల, భోజనశాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని సంబంధిత అధికారులకు సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత స్థాయికి ఎదిగేలా ఉపాధ్యాయులు మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.పాఠశాల, జూనియర్ కళాశాల నిర్వహణకు సంబంధించిన అంశాలను సంబంధిత అధికారులతో సమీక్షించి, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.ఈ సందర్శనలో నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, డిటిడివో నారాయణ రెడ్డి, తహసిల్దార్ ఎంపీడీవో , నెక్కొండ తహసిల్దార్ రాజ్ కుమార్,ఎంఎఈ హమీద్, సంబంధిత ఎంపీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనపై బీఆర్ఎస్ నిరసన



**పాలకుర్తి, సెప్టెంబరు 06(జనంసాక్షి)** వెయ్యి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేయకుండా రాష్ట్రాన్ని ధ్వంసం చేసిందని, నిరసిస్తూ ఆదివారం పాలకుర్తి శివారులో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన శిలాఫలకం వద్ద ప్రభుత్వం ఎలాంటి పనులు చేపట్టకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో జనగామ రోడ్డులోని మారమ్మ బోర్డుపై హరిత హోటల్ నిర్మాణానికి రూ. 25 కోట్లు మంజూరి చేసి భూమి పూజ చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు తట్టెడు మట్టిపోసిన దాఖలాలు లేవని అన్నారు. ఈ ప్రాంతంలో జన్మించిన పాల్కూరికి సోమనాథుడు, బమ్మెర పోతన, వాల్మీకి మహర్షి లాంటి కవులు నడియాడిన నేలను అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని అన్నారు. ఇప్పటికైన స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి హరిత హోటల్ నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎంపీపీ నాగిరెడ్డి, సర్పంచులు కమ్మగాని విజయ నాగన్న. బానోతు మహేందర్, నాయకులు పాము శ్రీనివాస్. ఉప సర్పంచ్ గాదపాక కిరణ్. వార్డు సభ్యులు కమ్మగాని సుధాకర్. వెలమ కంటి సతీష్. నాయకులు కడుదుల కరుణాకర్ రెడ్డి. కమ్మగాని సారయ్య. పరుశరాములు. జీడి మనోహర్. రేపాల అశోక్. గాదపాక శ్రీనివాస్. ఎండి ఇమామ్. ఎండి. రాజ్మొహ్మద్, శ్రావణ్, వెంకట్. కోల నారాయణ. బొమ్మిశెట్టి సోమ నరసయ్య. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ

### గ్రామ సర్పంచ్ శ్రీ కందికొండ రాజయ్య



**కాటారం సెప్టెంబర్ 6 (జనం సాక్షి ):** కాటారం మండల పరిధిలోని విలాసాగర్ గ్రామపంచాయతీ లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూసల శశికాంత్ యూత్ అధ్యక్షుడు రాజనాల నాగరాజు ఇందిరమ్మ కమిటీ మెంబర్లు చిగురు శ్రీనివాస్ మురుకుట్ల స్వామి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తున్న ఇందిరమ్మ ఇళ్లపథకం ఎంతో గొప్ప కార్యక్రమంగా నిర్వహించారు. మంచినీళ్ల మధుకర్ వారి కుటుంబ సభ్యులకు నూతన గృహ నిర్మాణానికి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 06 (జనం సాక్షి) :** నేడు సోమవారం స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మండల విద్యావనరుల కేంద్రం నందు మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగు తుందని,మండల ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి కుసుమ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు .అవార్డుగ్రహీతల వివరాలు తాటికొండ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పి వెంకటేశ్వర్లు, తాటికొండ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా సంధ్యారాణి,స్కూల్ అసిస్టెంట్లు శివుని పల్లి ఉన్నత పాఠశాలకు చెందిన టి అరుణ (తెలుగు), ఇ శ్రీకాంత్ (ఇంగ్లీష్), కె రజనీ (సోషల్), ఘన్ పూర్ ఉన్నత పాఠశాలకు చెందిన వై రాగమణి (హిందీ), మీదికొండ ఉన్నత పాఠశాలకుచెందిన ఎ సునీత (బయో సైన్స్),తాటికొండ ఉన్నత పాఠశాలకు చెందిన జి అనసూర్య (ఫిజికల్ సైన్స్),పాంనూర్ఎంపీ యుపిఎస్‌కు చెందిన జి రఘు ప్రసాద్ (మ్యాథ్స్), నమిలిగొండకు చెందిన జి జమున (తెలుగు),సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తానేధర్ పల్లి ఎంపీ యుపిఎస్‌కు చెందిన కె రాజు,పిఎస్ శివుని పల్లికి చెందిన డాక్టర్ ఎ శ్రీనివాసరాజ్, పిఎస్ స్టేషన్ ఘనపూర్ చెందిన కె అపర్ణ,పిఎస్ మీదికొండ టి ఉషా రాణి, పిఎస్ రంగరాయ గూడెం ఆర్ కమల, పిఎస్ స్టేషన్ ఘనపూర్ పి పద్మ, పిఎస్ తాటికొండ మీడియం చెందిన ఎండి సభిహా సుల్తానా, పిఎస్ హరిజన వాడ కె రాధిక, ఎం ఆర్ సీ కాంప్లెక్స్ సిబ్బంది ఎంఐఎస్ సిఓ స్టేషన్ ఘన పూర్ కె సునీత, సిఓ స్టేషన్ ఘనపూర్ జి యాదగిరి, సీఆర్పీలు శివుని పల్లి ఉన్నత పాఠశాల పి వెంకటేశ్వర్లు, స్టేషన్ ఘనపూర్ ఉన్నత పాఠశాల కె శ్రీలత, చాగల్ ఉన్నత పాఠశాల జి లవన్ కుమార్, స్టేషన్ ఘనపూర్ ఎం రమేష్ (మెసెంజర్), వీరందరికి ఉత్తమ అవార్డు రావడం జరిగిందని, అన్నారు. నవ్య సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల సేవలు అమూల్యం అని అన్నారు మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో అంద రు సకాలంలో హాజరు అయి కార్యక్రమన్నీ విజయవంతం చేయాలని అన్నారు.

## నెక్కొండలో పోలీస్ స్టేషన్లో కేసు పెట్టాలంటే భయం



**నెక్కొండ సెప్టెంబర్ 7 (జనం సాక్షి):** నెక్కొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో బాధితులు బాధతోని సమస్య పరిష్కార కోసం పోలీసులు స్టేషన్లో న్యాయం చేస్తారని, వెళ్తే బాధితుల దగ్గర నుండి వసూలు చేయడం, డబ్బులు ఇవ్వమని పీడించడం మొదలు పెడుతున్నారని ఆందోళన చెందుతున్నారు, సమస్యల పరిష్కారం చేసేవాళ్లే ఇబ్బంది పెడితే తమ బాధ ఎవరితో చెప్పుకోవాలని చెబుతున్నారు. నెక్కొండ పోలీస్ స్టేషన్లో స్టేషన్ ఇన్చార్జులు హెడ్ కానిస్టేబుళ్లు జమీదారులు ఎవరికి తోచిన పద్ధతిలో వాళ్ళ వసూలు చేసుకుంటున్నారని బాధితులు ఆందోళన చెంచుతున్నారు. స్టేషన్లో ఎస్ఐ లేకపోవడంతో ఉన్న వారిదే రాజ్యం అయిపోయినట్టు వ్యవహరిస్తున్నారని, స్టేషన్లో ఉండే అధికారులైన బాధ్యులపై చర్యలు తీసుకొని సమస్యను పరిష్కారం చూపుతానని వేడుకుంటున్నారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో అన్నదానం చేసిన ఎమ్మెల్యే గండ్ర



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లిలోని శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయ తృతీయ వార్షికోత్సవ, పవిత్రోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నదానం చేయించారు. ఆదివారం మూడో రోజు ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తులకు పంచామృతాభిషేకం, అలంకరణ, ప్రధాన హోమ కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు, అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, ఆలయ చైర్మన్ అన్నమనేని గోపాల్ రావు, డైరెక్టర్లు కేతిరి శుభాష్, అయితు రమేష్, నాలిక పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

### ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్ ) చెక్కుల పంపిణీ



**లక్షెట్టిపేట, సెప్టెంబరు 06(జనం సాక్షి)** మంచిర్యాల ఎమ్మెల్యే శ్రీ కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ చేతుల మీదుగా 312 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ.. లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్పిర్ గార్డెన్ లో లక్షెట్టిపేట్ మున్సిపాలిటీ, దండేపల్లి , లక్షెట్టిపేట మండలాలకు చెందిన 312 మంది లబ్ధిదారులకు మొత్తం 90,00,000/- విలువైన ముఖ్యమంత్రి సహాయనిధిసీఎం రిలీఫ్ చెక్కులను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ లబ్ధిదారులకు అందజేశారు.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనారోగ్య సమయంలో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ఒక ఆపన్నహస్తంగా నిలుస్తోంది. ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకతి శ్రీనివాస్,లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి-నర్సయ్య, వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి-వెంకటస్వామి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేష్, సింగిల్ విండో చైర్మన్లు ముత్యాల శ్రీనివాస్, దేవేందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్, గడ్డం త్రిమూర్తి, లక్షెట్టిపేట్ మండల అధ్యక్షులు సర్పంచ్ నలిమెల రాజు, పట్టణ అధ్యక్షులు సయ్యద్ షాహిద్ అలీ, మంచిర్యాల కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్పొరేటర్ తూముల నరేష్, మాజీ మండల అధ్యక్షులు పింగిలి రమేష్, మాజీ పట్టణ అధ్యక్షులు ఆరీఫ్, జిల్లా నాయకులు పూర్ణచంద్రరావు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు మెంబర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలకు జీవం పోసిన వర్షం

### రైతన్నలో కొత్త ఆశలు

**దేవరుప్పుల, సెప్టెంబర్ 6 (జనం సాక్షి):** దేవరుప్పుల మండలంలో కురిసిన వర్షంతో రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయి. వర్షాభావంతో ఇబ్బందులు పడుతున్న పంటలకు తాజా వర్షం ఊరటనిచ్చింది. పొలాల్లోకి నీరు చేరడంతో ఎండిపోయే దశలో ఉన్న పంటలకు జీవం వచ్చినట్లైందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షం పంటలకు ఎంతో మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కెరమెరిలో కోతుల బెడద - తీవ్ర ఇబ్బందుల్లో ప్రజలు





కెరమెరిలో కోతుల బెడద - భయాందోళనలో ప్రజలు

**కెరమెరి సెప్టెంబర్ 6 (జనంసాక్షి),** కెరమెరి మండల కేంద్రంలో కోతుల బెడద రోజురోజుకూ పెరుగుతోంది. మండల కేంద్రంలోని ప్రధాన రహదారులు, వీధుల్లో కోతులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గత వారం మండల కేంద్రానికి చెందిన మజీద్ గల్లీలో ఒక యువకుడిపై కోతి దాడి చేసి గాయపరిచింది. ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకెళ్లడం, చిన్నపిల్లలపై, వృద్ధులపై దాడి చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు. ముఖ్యంగా మండల కేంద్రంలోని కిరాణా దుకాణాలు, కూరగాయలు, పండ్ల దుకాణా వ్యాపారులు, హోటల్ వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దుకాణాల్లోకి చొరబడి సరుకులు, పండ్లు, కూరగాయలు ఇతర వస్తువులను కోతులు ఎత్తుకెళ్తున్నాయని, దుకాణాలు తెరిచేందుకు కూడా భయపడాల్సి వస్తోందని వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలుదారులు కూడా కోతుల భయంతో దుకాణాల వైపు రావడం లేదని, దీంతో వ్యాపారం దెబ్బతింటోందని వాపోతున్నారు. కార్యాలయాల ముందు నిలిపే వాహనాల నుంచి ముఖ్యమైన పత్రాలను కోతులు ఎత్తుకెళ్తున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతుల బెడద నుండి కాపాడాలని, అటవీ శాఖ మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కోతులను పట్టుకుని అడవిలో వదిలేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు, వ్యాపారస్తులు కోరుతున్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం పంపిణీ చేసిన బీజేపీ నాయకులు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 6 జనం సాక్షి** ఎల్కతుర్తి మండలంలోని దామెరగ్రామము భీమరములో ఇటీవల యాక్సిడెంట్ లో మరణించిన పాండ్రాల రాజు కుటుంబానికి దామెర గ్రామబీజేపీ శక్తికేంద్రం ఇంచార్జ్ ఠాకూర్ శ్యామ్ సింగ్, బీజేపీ మండల ఉపాధ్యక్షులు అంబీరు శ్రీనివాస్, రెండవ వార్డు మెంబెర్ గౌర్రె ప్రవీణ్, ఎల్కతుర్తి కోపరేటివ్ సింగల్ విండో డైరెక్టర్ మంతుర్తి సమ్మయ్య, బూత్ అధ్యక్షులు పాండ్రాల రాజయ్య. పాండ్రాల తిరుపతి, పాండ్రాల రాజు, ఒడ్డుల సంపత్ మొదలైనవాళ్ళు వారి కుటుంబానికి, 25 కిలోల బియ్యం అందజేసి వారికి మనోధైర్యాన్ని ఇవ్వడం జరిగిందనీ అన్నారు ఈ సందర్భంగా శ్యామ్ సింగ్ మాట్లాడుతూ.రాజు మృతి చెందడం బాధాకరం అని కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లవేళల అండగా ఉంటుందని అన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ గోవర్ధన్‌కు మాతృవియోగం

### మహబూబాబాద్ జిల్లా టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్



**మరిపెడ సెప్టెంబర్ 6 ( జనం సాక్షి)** మరిపెడ మండల సీనియర్ జర్నలిస్ట్, పోతుల గోవర్ధన్ తల్లి పోతుల కాంతమ్మ (84) అనారోగ్య కారణాలతో ఆదివారం మరిపెడలో మరణించారుద. విషయం తెలుసుకున్న టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గంధసిరి రవి మహబూబాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్‌లు జర్నలిస్ట్ గోవర్ధన్‌ను, పరామర్శించి కాంతమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరి వెంట మరిపెడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడు శ్రీ కుమార్, ఉపాధ్యక్షులు బానోత్ ప్రవీణ్ నాయక్, సీనియర్ జర్నలిస్ట్ రేఖ అశోక్, కారంపురి వెంకటేశ్వర్లు, బోడ శ్రీనివాస్, మూడు విజయకుమార్, ఉప్పల రమేష్ పాల్గొన్నారు

## ఆటోమొబైల్ షాపును ప్రారంభించిన సర్పంచ్ కమ్మగాని విజయ



**పాలకుర్తి, సెప్టెంబర్ 06 (జనంసాక్షి)** పాలకుర్తి మండల కేంద్రంలో బస్టాండు ఆవరణలోని జనగామ రోడ్డు మార్గంలో నూతనంగా ఏర్పాటు చేసిన మణికంఠ ఆటోమొబైల్స్ సర్వీస్, టీ స్నాక్స్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయ మాట్లాడుతూ పాలకుర్తి అభివృద్ధిలో వ్యాపార రంగం కీలక పాత్ర పోషిస్తుందని, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేయడం అభినందనీ యమని అన్నారు.స్థానిక ప్రజలకు నాణ్యమైన ఆటోమొబైల్ సర్వీసులు, టీ, ఫాస్ట్ ఫుడ్ అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. నూతనంగా ప్రారంభించిన వ్యాపారాలు విజయవం తంగా కొనసాగుతూ మరింత అభివృద్ధి సాధించాలని, భవిష్యత్‌లో మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడి కుంట తండా సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్, పాలకుర్తి ఉప సర్పంచ్ గాదెపాక కిరణ్, వార్డు సభ్యులు మామిండ్ల కవిత-శోభన్ బాబు, కామారపు సునీల్, సలేంద్ర రమ-సోమన్న, కమ్మగాని సుధాకర్, నెమురుగొమ్ముల శ్రీనివాస్ రావు, కమ్మగాని శ్రీకాంత్, వెలమకంటి, స్వప్న సతీష్, గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

# మేడిపల్లిలో ఘరానా మోసం


### అధికారుల విచారణతో 'గుట్టు' వీడేనా?

రూ.37 లక్షల పనుల వెనుక అసలు వ్యవహారం ఏమిటి? విడిసి ఎలా ఏర్పడింది? గ్రామసభ జరిగిందా? తీర్మానాలపై ఉన్న సంతకాలు నిజమైనవేనా? పనులకు సంబంధించిన రికార్డులు నిబంధనల ప్రకారమే ఉన్నాయా?

ఇవన్నీ ఇప్పుడు అధికారుల ముందున్న కీలక ప్రశ్నలు. ఆరోపణలు నిజమా? కాదా? అన్నది తేల్చాల్సింది విచారణే. అయితే విచారణ పూర్తికాకముందే పనులు కొనసాగితే మరిన్ని అనుమానాలకు తావిచ్చే అవకాశం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. అందుకే ముందుగా విచారణ.. ఆ తర్వాతే నిర్మాణం అన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది.







### మేడిపల్లి స్కూల్లో చెట్ల నరికివేత!

పాఠశాల ఆవరణలో అటవీశాఖ అనుమతులు లేకుండా సుమారు 13 భారీ చెట్లను నరికివేసినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు నీడనిచ్చే వృక్షాలను విచ్చలవిడిగా నరికివేసి, కర్రలను సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లు సమాచారం ఉందని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ కనీస అవగాహన లేకుండా పనులు చేపట్టడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యులపై వాల్టా చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలని, నరికిన చెట్లపై జిల్లా డీఎఫ్ఓ విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

### తేల్చకుంటే ఉద్యమమే!

నాయకపోడు సేవా సంఘం జిల్లా అధ్యక్షులు గొట్టం భూమయ్య ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించారు. ఆశ్రమ పాఠశాల కాంపౌండ్‌వాల్ పనులను నిలిపివేసి విడిసి ఏర్పాటు, సభ్యుల ఎంపిక, తీర్మానాలు, సంతకాలపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. గ్రామసభ నిర్వహించి, స్థానిక గిరిజనుల భాగస్వామ్యంతో నూతన విడిసి ఏర్పాటు చేసిన తర్వాతే పనులు చేపట్టాలని స్పష్టం చేశారు. విచారణ లేకుండా పనులు కొనసాగిస్తే జిల్లా స్థాయిలో ఆందోళన ఉధృతం చేసి, అవసరమైతే ఐటిడిఎ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై బిఆర్ఎస్ మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు జెల్ల మోహన్‌రాజ్ యాదవ్, వార్డు సభ్యులు చింతల వినోద, మాజీ సర్పంచ్ చింతల సుధాకర్, అప్పాల భూమేష్ యాదవ్, జెల్ల స్వామి యాదవ్, గడవెని రాజేందర్ యాదవ్, వెన్నపురెడ్డి సమ్మిరెడ్డి, గాదె మహేష్, బోధ ఓదెలు సైతం అధికారుల తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. విడిసి ఏర్పాటు, సభ్యుల ఎంపిక, తీర్మానాలపై వచ్చిన ఫిర్యాదులపై పారదర్శకంగా విచారణ చేపట్టాలని, విచారణ పూర్తయ్యే వరకు పనులను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిబంధనల ఉల్లంఘనలు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## సీతారామ తెస్తారా? రాజీనామా చేస్తారా?



బయ్యారం పెద్ద చెరువు ఎల్ నినో ప్రభావంలో కూడా నిండిన విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. చెరువు నిండినప్పటికి ఆయకట్టు సాగు భూమి అధిక మొత్తంలో ఉండడం తో అధికారులు నీటిని పంటల చివరి వరకు అందించ లేమని నీటిని వదలడం లేదని తెలిపారు. అదే రోళ్ళ పాడు ఎత్తిపోతల పథకం అమలు జరిగి వుంటే ఈ నాడు రాష్ట్రం మొత్తంగా బయ్యారం,గార్ల వైపు చూసేదని అన్నారు. సీతారామ ద్వారా గోదావరి జలాలను బయ్యారం చెరువుకు రప్పించాలని కోరారు.

### ప్రజల్లోకి వెళ్ళలేక పోతున్నాం

ఉమ్మడి రాష్ట్రం లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడిన రోజుల్లో సైతం బయ్యారం,గార్ల మండలాలు పచ్చని పైర్లతో కలకలాడేవి ఆలాంటి బయ్యారం పెద్ద చెరువు తీవ్ర ఎల్ నినో ప్రభావ పరిస్థితుల్లో సైతం చెరువు అలుగు పారింది. పంటలు సాగు చేసిన రైతులు నీటిని విడుదల చేయాలని కోరుతున్నారు. అధికారులు ప్రస్తుత పంటలకు నీరు సరిపోవు అంటున్నారు. రానున్న రోజుల్లో వర్షాలు వస్తాయన్న నమ్మకం కనిపించడం లేదు. ఈ పరిస్థితుల్లో నీరు వదిలితే రైతులు పెట్టుబడులు పెడతారు. వర్షాలు రాక పోతే రైతులు తీవ్రంగా నష్టపోతార నే ఆలోచనతో అధికారులున్నారూ. ఈ పరిస్థితుల్లో రైతులు సీతారామ జలాలగురించి మమ్ములను నిలదీస్తున్నారు,గోదావరి జలాలు వచ్చి వుంటే మాకు ఈ పరిస్థితి వచ్చేది కాదుగదా అని ప్రశ్నిస్తున్నారు. వారికి సమాధానం చెప్పలేక పోతున్నామని ఎమ్మెల్యే ముందు నాయకులు ఆవేదన వెలిబుచ్చారు. గోదావరి జలాలు రాక పోతే ప్రజల్లోకి వెళ్ళలేమనీ,అవసరమైతే మీరు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసైన సరే ప్రభుత్వం పై వత్తిడి తేండి, మిమ్ములను మాగుండెల్లో పెట్టుకుని మళ్ళీ అసెంబ్లీకి పంపిస్తాం అని పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్య నుద్దేశించి అన్నారు. మాప్రాంతం పై ఎవరు వివక్షత చూపుతున్నారని,ఎందుకు ఎలై న్ మెంట్ మార్చి మా ప్రాంతానికి సీతారామ ద్వారా గోదావరి జలాలను రాకుండా అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. రాజకీయాలకతీతంగా రైతులు ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి వెళ్లి గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా మా ప్రాంతాన్ని రప్పించుకోవడానికి కలిసికట్టుగా కదులుతామని మీరు ముందుండి నడవాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను రైతులు ప్రజాప్రతినిధులు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కనకయ్య మాట్లాడుతూ నేను ఒక రైతు బిడ్డని, రైతుల ఆవేదనను నేను అర్థం చేసుకుంటానని , తాను ఎల్లప్పుడూ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిని కోరుకుంటానని రైతులు ప్రజాప్రతినిధులు ఆవేశాలకు లోను కావద్దని కోరారు. ఎలాంటి ఆందోళనలు లేకుండానే రానున్న శాసనసభ సమావేశాల్లో మీ ఆలోచనలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి గోదావరి జలాలను మీ ప్రాంతానికి రప్పించడానికి కృషి చేస్తానని రైతులకు ప్రజాప్రతి నిధులకు హామీ ఇచ్చారు.



## గజ్జలమ్మ గుడి వద్ద ట్రాన్స్‌ఫార్మర్ పరిశీలన

### భైంసా ఏడిఈ కి గ్రామస్తుల వినతి

**కుంటాల , సెప్టెంబర్ 6( జనం సాక్షి ):** కుంటాల మండల కేంద్రంలోని ప్రసిద్ధ గజ్జలమ్మ దేవాలయం వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను భైంసా విద్యుత్ శాఖ ఏడిఈ చాట్ల మోహన్ కుమార్ శనివారం పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని, సదరు ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి షిఫ్టింగ్ (మార్పిడి) చేయాలని ఈ సందర్భంగా స్థానిక గ్రామస్తులు కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఏడిఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక విద్యుత్ శాఖ ఏఈ జుట్టు విష్ణు,గ్రామ పెద్దలు తోట రఘు, సక్రపు గజేందర్, అర్థపు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పోచమ్మ బోనాల సందడి

**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 06 (జనం సాక్షి) :** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలో పోచమ్మ బోనాల సందడి నెలకొంది. స్థానిక ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు భక్తిశ్రద్ధలతో నెత్తిమీద పోచమ్మ బోనాలు పెట్టుకొని డప్పు చప్పుల నడుమ పోచమ్మ దేవాలయానికి వెళ్లి తమ మొక్కులు చెల్లించుకున్నారు.



## వినాయక చవితి వేడుకలను ప్రశాంతంగా నిర్వహించాలి

- **రౌడీషీటర్లకు మిల్స్ కాలనీ ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ హెచ్చరిక**



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 06 (జనం సాక్షి) :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ రౌడీషీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేకంగా కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పండుగ సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, ప్రత్యేక పూజలు, ఊరేగింపులు, నిమజ్జనం కార్యక్రమాల సమయంలో ఎలాంటి గొడవలు, అల్లర్లు లేదా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడవద్దని రౌడీషీటర్లను హెచ్చరించారు. పండుగ సందర్భంగా ఎలాంటి వివాదాలు, ఘర్షణలకు తావివ్వకుండా సంయమనం పాటించాలని సూచించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా, పోలీసుల సూచనలు మరియు నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే పోలీసుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా పోలీస్ సిబ్బందితో నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని, ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వినాయక చవితి మరియు నిమజ్జనం కార్యక్రమాలను ప్రజలందరూ శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖకు సహకరించాలని ఇన్‌స్పెక్టర్ మంగీలాల్ కోరారు.

## చెన్నూరులో ఫ్యాక్షన్ రాజకీయాలకు చెక్ పెట్టాలి

- **కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన మోసం: బాల్క సుమన్**
- **హామీల అమలులో ప్రభుత్వం విఫలం: కొప్పుల ఈశ్వర్**




**రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 06(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్ బాల్క సుమన్ ఆరోపించారు. ఆదివారం క్యాతనపల్లిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 45 వేల ఉద్యోగాలు, ఆడపిల్లలకు స్కూటీల హామీలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. చెన్నూరులో మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ ఫ్యాక్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ, వ్యక్తిగత విమర్శలు, కక్షసాధింపు రాజకీయాలు విడనాడి నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో చెన్నూరు నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. చెన్నూరులో పరిశ్రమ ఏర్పాటు చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. రాజకీయ ప్రయోజనాల కోసం పార్టీలు మారిన మంత్రి వివేక్‌కు కేసీఆర్, సుమన్‌పై విమర్శలు చేసే నైతిక హక్కు లేదన్నారు. సమావేశంలో టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ సంధ్యారాణి, పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాలికపై లైంగికదాడికి యత్నం

**బెల్లంపల్లి, సెప్టెంబర్ (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణం శాంతిఖని బస్తికి చెందిన మూడేళ్ల మైనర్ బాలికపై శనివారం రాత్రి లైంగిక దాడి యత్నం ఘటన కలకలం రేపింది. బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ తెలిపిన వివరాల ప్రకారం కంపెల కిష్టయ్య బాలికను ఆడిస్తూ ఉంటాడు. అదే చదువుతో సదరు బాలిక పై అత్యాచార యత్నానికి ఒడిగట్టాడు. చిన్నారి తప్పించుకొని కేకలు వేసుకుంటూ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు చెప్పింది. కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనస్థలికి వెళ్లి విచారణ చేశారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలికను ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు నిందితుడి పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్టు బెల్లంపల్లి టూ టౌన్ ఎస్సై తిరుపతి తెలిపారు. బెల్లంపల్లి రూరల్ సీఐ హనోక్ కేసు దర్యాప్తు చేసి ఆదివారం మధ్యాహ్నం నిందితుడు కంపెల కిష్టయ్యను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు వివరించారు.

# ఎంపీ , ఎంఎల్ఏ ల పెన్షన్‌లను వెంటనే రద్దు చేయాలి

**సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య**



**మంచిర్యాల ప్రతినిధి సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** తమ యవ్వనాన్ని , సర్వస్వాన్ని పూర్తిగా సింగరేణి తల్లికి ధర పోసిన బొగ్గు పెన్షన్ దారులకు కరువు భత్యం తో కూడిన 50 శాతం పెన్షన్ ఇవ్వాలని శ్రీరాంపూర్ లో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం డిమాండ్ చేశారు. ఆదివారం మంచిర్యాల జిల్లా లోని శ్రీరాంపూర్ , ఆర్కే 6 లక్ష్మి నగర్ కొత్త గుడిశాలలో జరిగిన సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోల్ ఇండియా యాజమాన్యాన్ని డిమాండ్ చేసినది. మేము ఓట్లు వేస్తే ఎంపీ లుగా , ఎంఎల్ఏ లుగా గెలిసి , కేవలం 5 సంవత్సరాలు మాత్రమే వివిధ పార్టీలలో , ప్రభుత్వాలలో విధులు నిర్వహించిన ఎంపీ లకు , ఎంఎల్ఏ లకు ప్రజలు కట్టే వివిధ రకాల పన్నులతో 2-2 పెన్షన్ లు తీసుకుంటున్న ఎంపీ లకు , ఎంఎల్ఏ లకు ప్రభుత్వాలు ఇచ్చే పెన్షన్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు . ప్రజల ఓట్లతో ఎంఎల్ఏ లుగా , ఎంపీ లుగా గెలిసిన వారికి ప్రజలు కదుతున్న పన్నులతోటే ఎంఎల్ఏ గా గెలిసి , ఎంపీ గా గెలిసి కాల పరిమితి పూర్తి అయిన వారికి 2-2 పెన్షన్ లు ఇవ్వడాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి పెంచాలని ఒప్పందం ఉన్న గత 28 సంవత్సరాల కాలం నుండి ఒక శాతం కూడా పెన్షన్ పెంచకపోవడం మూలాన 350 నుండి 1000 రూపాయిల లోపు పెన్షన్ పొందే సింగరేణి విశ్రాంత ఉద్యోగులు చాన దుర్భర జీవితాలను గడుపుతున్నారని సరైన సమయానికి వైద్యం అందక కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం తీసుకునే స్తోమత లేక విశ్రాంత ఉద్యోగులు కొందరు చనిపోయిన సందర్భాలు ఉన్నాయి అని పేర్కొన్నారు. అందుకే బొగ్గు పెన్షన్ దారులకు 50 శాతం పెన్షన్ పెంచాలని కనీస పెన్షన్ 15000 వేలు గా నిర్ణయించాలని బ్రూ=మీా వైద్య ఖర్చులకు 8 లక్షలకు బదులు 25 లక్షల వరకు వైద్య సౌకర్యాలు అందించాలని పెరిగిన గ్రాడ్యుటీ సీలింగ్ అధికారులకు మాదిరిగానే 2017 నుండే 20 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 09-09-2026 బుధవారం రోజున నస్పూర్ లోని ఉదయం 9 గంటల నుండి సింగరేణి గార్డెన్ లో జరిగే సింగరేణి విశ్రాంత ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని ఈ సమ్మేళనం లో శ్రీరాంపూర్ జీఎం గారు , జపీూఖీ అధికారులు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని , ఈ యొక్క ఆత్మీయ సమ్మేళనం సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదురుకునే పలు సమస్యల పైన తీర్మానాలు చేసి పోరాట కార్యక్రమాలను రూపొందించుకోవడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు రాళ్లబండి రాజన్న , ఉపాధ్యక్షులు జి గంగయ్య , ఎన్ సదాశివ చారి , ప్రధాన కార్యదర్శి పుదారి నర్సయ్య, కోశాధికారి బింగి రాజేశం , శ్రీరాంపూర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు బెక్కం రామయ్య, ఎం కొమురయ్య , మూల సాంబయ్య , కల్వల బొంగయ్య , రేణికుంట్ల చంద్రయ్య , గంధం రమేష్ తదితరులు పాల్గొన్నారు..



## ఎస్ఐఆర్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నర్సంపేట సెప్టెంబర్ 6 ( జనం సాక్షి) :** నర్సంపేట మండలం లక్నుపల్లిలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఐఏఎస్ ఆదివారం. పరిశీలించారు. ఈ సందర్భంగా స్పెషల్ కంపెయిన్ డే లో పోలింగ్ కేంద్రాలలో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణ, పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఓటర్లకు అందిస్తున్న సేవలు, సంబంధిత దరఖాస్తులు, ప్రక్రియ పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని నిబంధనలకు అనుగుణంగా, ఫారం 6,7,8 లను అందుబాటులో ఉండేలా చూడాలని,నిర్దేశించిన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేసి ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. శని,ఆదివారాల్లో నిర్వహించినాఎస్ఐఆర్ ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనైనదని, మళ్ళీ ఈ నెల 12,13 తేదీలలో కుండా ఎస్ ఐ ఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ అవగాహాన్ని ఏదేని సందేహాలు ఉన్న ఓటర్లు ఉపయోగించు కోవాలని వారు అన్నారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ వెంట నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రవిచంద్ర రెడ్డి .తదితరులు ఉన్నారు.



## గురువులకు ఘన సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సమాజాభివృద్ధిలో గురువుల పాత్ర కీలకమని రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు శిరుప అనిల్ అన్నారు. భూపాలపల్లి సింగరేణి కమ్యూనిటీ హాల్ లో జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. హైదరాబాద్ ఉప్పల్ లో 13న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరిగే భూమిపూజకు ఆర్యవైశ్యులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పవిత్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తణుకు శ్రీనివాస్, కోశాధికారి గర్రెపల్లి అనిల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఐతు రమేష్, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు దారం నగేష్ కుమార్, అనంతుల రమేష్ బాబు, గణపురం సర్పంచ్ రాధిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ సభ్యులకు సన్మానం

**ఇచ్చోడ ఆగష్టు 06( జనం సాక్షి):** ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తూరు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి అజయ్, ఉపాధ్యక్షులు సిరిగిరి శ్రీనివాస్, జాకీర్‌తో పాటు కమిటీ సభ్యులను ఆదిలాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే 143 కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే 143 జిల్లా కమిటీ సభ్యులు, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే 143 జిల్లా అధ్యక్షుడు బెత రమేష్, రాజు, శివ, మహాదేవ్, ప్రవీణ్, అమీర్, షాకీర్,అల్లం సాయి తదితర జర్నలిస్టులు, నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సింగరేణి సూపర్ బజార్‌పై బడా వ్యాపారుల కన్ను

**సూపర్ బజార్ ప్రైవేట్ చేస్తే సహించం**
**విప్లవ కార్మిక సంఘాల డిమాండ్**




**బెల్లంపల్లి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** సింగరేణి కార్మికులు, ఉద్యోగుల సంక్షేమం కోసం ఏర్పాటైన సింగరేణి సూపర్‌బజార్లను బడా వ్యాపారస్తుల చేతుల్లో పెట్టే ఆలోచనను విరమించుకోవాలని విప్లవ కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కార్మికుల అవసరాల కోసం ఏర్పాటు చేసిన సూపర్‌బజార్‌ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తే అసలు లక్ష్యమే నీరుగారిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా సింగరేణి కార్మిక కుటుంబాలకు నిత్యావసర వస్తువులను అందిస్తూ వచ్చిన సూపర్‌బజార్ ఒక వ్యాపార సంస్థ మాత్రమే కాదని, అది కార్మిక సంక్షేమ వ్యవస్థలో భాగమని వారు తెలిపారు. గతంలో సూపర్‌బజార్ల ద్వారా కార్మికులకు తక్కువ ధరలకు నిత్యావసర సరుకులు, ఇతర వస్తువులు అందించడంతో పాటు క్రెడిట్ సౌకర్యం కూడా ఉండేదన్నారు. ప్రైవేటు చేతుల్లో పెడితే ప్రయోజనం ఎవరికో అందరికి తెలిసిందే అన్నారు. సూపర్‌బజార్‌ను బడా వ్యాపారస్తులకు అప్పగిస్తే కార్మికుల ప్రయోజనాల కంటే వ్యాపార లాభాలకే ప్రాధాన్యత దక్కే అవకాశం ఉందని వారు ఆరోపించారు. బయట మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడితే చివరికి భారమయ్యేది సింగరేణి కార్మిక కుటుంబాలపైనే అన్నారు. కార్మికుల చెమటతో నడిచే సింగరేణి సంస్థకు చెందిన సంక్షేమ సదుపాయాన్ని ప్రైవేటు లాభాల కోసం అప్పగించాల్సిన అవసరం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు సూపర్ బజార్ నిర్వహణలో లోపాలు ఉంటే వాటిని గుర్తించి సరిదిద్దాలని, సిబ్బంది కొరత, సరుకుల సరఫరా, పర్యవేక్షణ వంటి సమస్యలను పరిష్కరించాలని కోరారు. గతంలో సూపర్‌బజార్లలో పర్యవేక్షణ లోపాలు, నిర్వహణ సమస్యలపై ఆరోపణలు వచ్చినట్లు వార్తలు వెలువడ్డాయన్నారు. లోపాలను సరిచేయకుండా సూపర్‌బజార్‌ను బడా వ్యాపారస్తులకు అప్పగించడం సమస్యకు పరిష్కారం కాదని వారు స్పష్టం చేశారు. సింగరేణి యాజమాన్యం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి సూపర్‌బజార్‌లను ఆధునీకరించాలని, ఆన్‌లైన్ విక్రయాలు, డిజిటల్ బిల్లింగ్, పారదర్శక స్టాక్ నిర్వహణ, కఠినమైన ఆడిట్ విధానం తీసుకురావాలని కోరారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన సూపర్‌బజార్‌ను సింగరేణి యాజమాన్యమే కొనసాగించాలని, బడా వ్యాపారస్తులకు అప్పగించే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో విప్లవ కార్మిక సంఘాల నాయకులు ఠాకూర్ మణిరామ్ సింగ్, అంబాల మహేందర్, ఎం పోచమల్లు, గజ్జె దుర్గయ్య, మధునయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చించోలి (బి) గ్రామంలో గణేష్ ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం



**సారంగాపూర్,సెప్టెంబర్6(జనం సాక్షి) :** నిర్మల్ జిల్లా ఎస్పి డా. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామంలో రానున్న గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులతో ఆదివారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ,గణేష్ ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని నిర్వాహకులకు సూచించడం జరిగింది. ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహిస్తూ, ప్రభుత్వ నిబంధనలు మరియు పోలీసు శాఖ సూచనలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేయడం జరిగింది. ప్రజలు, నిర్వాహకులు పరస్పర సహకారంతో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా మరియు స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతి గణేష్ మండపాల వద్ద కచ్చితంగా సీసీటీవీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలని కోరగా యువత సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం జరిగింది. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ సాయన్న, ఉప సర్పంచ్ పోశెట్టి, వీడిసి సభ్యులు మరియు యువత పాల్గొన్నారు.

# కెరమెరిలో గంజాయి మొక్కలు స్వాధీనం

**కెరమెరి, సెప్టెంబర్ 6 (జనంసాక్షి) :** విశ్వసనీయ సమాచారం మేరకు కెరమెరి పోలీసులకు ఆత్రం భీంరావ్, తండ్రి పేరు: రాములు, ఎస్టి (కొలాం), శివగూడ, బాబేఝరి గ్రామనికి చెందిన వ్యక్తి వ్యవసాయ పొలంలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు కెరమెరి పోలీసులు సంబంధిత వ్యక్తి వ్యవసాయ పొలానికి వెళ్లి, వ్యవసాయ అధికారి మరియు పంచాయితీ సాక్షుల సమక్షంలో పొలాన్ని తనిఖీ చేయగా రెండు గంజాయి మొక్కలు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడు ఆత్రం భీంరావ్ను అదుపులోకి తీసుకుని, పంచాయితీ సాక్షుల సమక్షంలో పంచనామా నిర్వహించి, స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్కలతో పాటు అతడిని కెరమెరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ఆత్రం భీంరావ్‌పై సంబంధిత చట్టంలోని నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు కెరమెరి ఎస్సై రాజు తెలిపారు. గంజాయి సాగు, అక్రమ రవాణా మరియు వినియోగానికి పాల్పడే వారిపై కెరమెరి పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతూ, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.